TEL:T/TG/2024/0814

# మన వెలుగు

ప్రతి వార్త ప్రజల వైపు    తెలుగు దినపత్రిక

MANA VELUGU TELUGU DAILY

విలేఖరులు కావలెను...

మన వెలుగు తెలుగు దినపత్రికకు
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ లోని అన్ని జిల్లాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు
మరియు నియోజకవర్గ,మండలవారిగా విలేఖరులు కావలెను,
తెలుగు భాష మీద కనీస అవగాహన కలిగివుండి, వార్తలు
రాయగలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును..
మరిన్ని వివరాలకు సంప్రదించండి...

9440555990

పబ్లిషర్ : హైదరాబాద్   సంపుటి :01   సంచిక : 325   శనివారం 02-08-2025   పేజీలు : 06   వేల : 05/-

## తెలంగాణ క్రీడా రంగానికి మంచి భవిష్యత్తు

**- నూతన క్రీడా విధానంతో మారనున్న క్రీడారంగ ముఖచిత్రం**

**- సీఎం రేవంత్ గారి ఆలోచనల ప్రతిరూపమే నూతన క్రీడా విధానం**

**- రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి**



సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు సమగ్రమైన తెలంగాణ క్రీడా విధానం-2025 ను రూపొందించామని రాష్ట్ర క్రీడలు యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం వనపర్తి నియోజకవర్గం ఆత్మకూరు కేంద్రంలో స్పోర్ట్స్ కాంప్లెవ్ పోస్టర్ ను తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దశాబ్ద కాలం నుండి విస్మరించబడ్డ క్రీడా రంగము సీఎం రేవంత్ రెడ్డి గారి నాయకత్వం లో వేగవంతంగా పనిచేస్తూ రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి కృషి జరుగు తోందని అన్నారు. తాను క్రీడల మంత్రిగా బాధ్యతలు చేపట్టిన మొత్తం మొట్టమొదటి క్యాబినెట్ సమావేశంలోనే క్రీడారంగం ఆమోదింపబడటము ఒక క్రీడాకారుడిగా తనకి ఎంతో సంతోషం కలిగించిందని అన్నారు. దీర్ఘకాలిక క్రీడల అభివృద్ధి కొరకు ఉద్దేశించబడ్డాయి ఈ నూతన క్రీడా విధానాన్ని పటిష్టంగా పకడ్బందీగా అమలు చేయడానికి దేశవ్యాప్తంగా ఉన్న వివిధ క్రీడారంగా నిష్ణాతులు వివిధ క్రీడా సమాఖ్యల ప్రతినిధుల తో కలిసి విస్తృత స్థాయిలో ఈ స్పోర్ట్స్ కాంక్లేవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడా విధానం-2025 తెలంగాణ క్రీడా రంగానికి ఒక నూతన వరవడిని సాధించి జాతీయ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ క్రీడా రంగానికి క్రీడాకారులకు మంచి భవిష్యత్తును అందజేస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడానికి, మట్టిలో మాణిక్యాల ను గుర్తించి వారిని ప్రపంచ ఛాంపియన్లుగా ఇది ఈ క్రీడా విధానం ఎంతో దోహదం చేస్తుందని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, నూతన క్రీడా విధానంతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ బాధ్యతలు మరింత విస్తరించబోతున్నాయని వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా క్రీడా కార్యక్రమాలను నిర్వహించడానికి, క్రీడాకారుల ను ప్రోత్సహించడానికి బహుముఖంగా తెలంగాణ స్పోర్ట్స్ తాటి సేవలు అందజేయడానికి ఈ విధానం ఎంతగానో దోహదం చేస్తుందని తెలిపారు. సీఎం రేవంత్ రెడ్డి గారి కృషి వల్ల తెలంగాణ క్రీడారంగ ముఖచిత్రమే మారిపోతుందని ఆయన వివరించారు. ఒక ఏడాదికాలంగా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ తరఫున ఎన్నో జాతీయ అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలు నిర్వహించామని, రానున్న రోజుల్లో ఈ కృషిని మరింత రెట్టింపు ఉత్సాహంతో కొనసాగిస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ రహమతుల్లా స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్ జెన్నిఫర్ లార్సన్‌కు

**- మంత్రి శ్రీధర్ బాబు ఆత్మీయ వీడ్కోలు**



హైదరాబాద్ అమెరికా కాన్సుల్ జనరల్‌గా తన పదవీకాలాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న జెన్నిఫర్ లార్సన్‌కు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గురువారం ఆత్మీయ వీడ్కోలు పలికారు. తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే చేనేత చీరను ఆమెకు బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ - అమెరికా మధ్య సత్సంబంధాలను బలోపేతం చేసేందుకు ఆమె విశేష కృషి చేశారని కొనియాడారు. విద్య, సాంస్కృతిక మార్పిడి, వాణిజ్య రంగాల్లో భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో కీలకంగా వ్యవహరించారన్నారు. ఆమె అందించిన సహకారం, దార్శనికతకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లోనూ తెలంగాణ - అమెరికా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు మరింత బలోపేతం అయ్యేలా సహకారం అందించాలని కోరారు. ఆమె తదుపరి ప్రయాణంలోనూ విజయం సాధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## బీసీ చైతన్య రథాలను ప్రారంభించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



బీసీ బిల్లుల సాకారం కోసం తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత గారు చేపట్టబోయే 72 గంటల నిరాహారదీక్ష కు మద్దతుగా జిల్లా కేంద్రాలకు బీసీ చైతన్య రథాలు బయల్దేరాయి. జిల్లాలకు తరలుతోన్న బీసీ చైతన్య రథాలను గురువారం బంజారాహిల్స్ లోని తన నివాసం వద్ద ఆమె జెండా ఊపి ప్రారంభించారు. యూపీఎఫ్ కన్వీనర్ బొల్ల శివశంకర్, కో ఆర్డినేటర్ ఆలకుంట హరి, తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా ఆస్పత్రులను అభివృద్ధి చేస్తాం

**- ఖాళీ పోస్టులన్నింటినీ భర్తీ చేస్తాం**

**- సమీక్షా సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**



నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలోని అన్ని విభాగాలలో అవసరమైన వైద్య పరికరాలు, సౌకర్యాలను కల్పిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. ఇందుకుగాను అవసరమైన ప్రతిపాదనలను తక్షణమే రూపొందించి సమర్పించాల్సిందిగా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్, ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో అభివృద్ధిపరిచిన డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించారు .అంతేకాక డయాలసిస్ కేంద్రానికి వచ్చిన నూతన వైద్య పరికరాలను పరిశీలించారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్ ఛాంబర్ లో ఆసుపత్రి వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో వైద్య రంగాన్ని బలోపేతం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించడంలో భాగంగా పోస్టుల భర్తీతో పాటు, ఎన్ఐసి, పిఐసి, ఆర్థోపెడిక్ తదితర అన్ని విభాగాలలో కావాల్సిన సౌకర్యాలను ఏర్పాటు చేస్తామని, అలాగే బ్లడ్ బ్యాంక్ కు అవసరమైన రిఫ్రిజిరేటర్ ఇతర సౌకర్యాలను కల్పిస్తామని తెలిపారు. ఇందుకు కావలసిన సౌకర్యాలు,వైద్య పరికారాలపై స్పష్టంగా ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. త్వరలోనే బ్లడ్ బ్యాంక్ ద్వారా ఉచిత రక్తదాన శిబిరాన్ని నిర్వహించేందుకు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.ప్రసవం తర్వాత తల్లికి,బిడ్డకు పనికి వచ్చేలా ఎం సి హెచ్ కిట్లను అందించేందుకు అన్ని వస్తువులతో కిట్లను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని, ఇందుకు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమైన సహాయాన్ని అందజేస్తామని తెలిపారు. ఖాళీగా ఉన్న ఫిజీషియన్, సర్జన్ పోస్టుల భర్తీకి చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ఆస్పత్రికి అవసరమైన ఇతర మౌలిక వసతులు, భవనాలు, సివిల్ పనులు,పోస్టులకు సైతం ప్రతిపాదనలు సమర్పించాలని చెప్పారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి,జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటిండెంట్ డాక్టర్ అరుణ కుమారి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ పుట్ల శ్రీనివాస్, డిప్యూటీ డిఎం హెచ్ ఓ వేణుగోపాల్ రెడ్డి ,ఆసుపత్రి వైద్యులు, తదితరులు ఈ సమక్షా సమావేశానికి హాజరయ్యారు.

## మాలేగావ్ పేలుడు కేసులో ముంబైలోని ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు

**- ప్రజ్ఞా ఠాకూర్ సహా ఏడుగురు నిర్దోషులే..**

**ముంబై జూలై 31:** మాలేగావ్ పేలుడు కేసులో ముంబైలోని ప్రత్యేక కోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో నిందితులుగా అభియోగాలు ఎదుర్కొంటున్న మాజీ ఎంపీ, బీజేపీ నాయకురాలు ప్రజ్ఞా సింగ్ ఠాకూర్ లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్ సహా మొత్తం ఏడుగురిని ఎన్ఐఏ కోర్టు నిర్దోషులుగా తేల్చింది. ఈ మేరకు గురువారం సంచలన తీర్పు వెలువరించింది. 2008 సెప్టెంబరు 29న మహారాష్ట్రలోని నాసిక్‌లో గల మాలేగావ్‌లో మసీదుకు సమీపంలో భారీ పేలుడు సంభవించిన విషయం తెలిసిందే. ఈ పేలుడు తీవ్రతకు ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. వంద మందికి పైగా గాయపడ్డారు. ఈ కేసులో తొలుత యాంటీ టెర్రర్ స్క్వాడ్ (ఏటీఎస్) దర్యాప్తు ప్రారంభించగా.. ఆపై కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏ స్వీకరించింది. ఈ కేసులో ఇప్పటివరకు 220 మంది సాక్షులను విచారించారు.ఈ ఘటనపై 17ఏళ్ల పాటు విచారణ జరగ్గా తాజాగా జస్టిస్ ఏకే లహోటి తీర్పును వెలువరించారు. ఇక ఈ కేసులో ప్రజ్ఞా ఠాకూర్‌తోపాటూ లెఫ్టినెంట్ కర్నల్ ప్రసాద్ పురోహిత్, మేజర్ (రిటైర్డ్) రమేష్ ఉపాధ్యాయ్, సుధాకర్ చతుర్వేది, అజయ్ రహిర్కర్, సుధాకర్ ధర్ ద్వివేది అలియాస్ శంకరాచార్య, సమీర్ కులకర్ణిలను నిర్దోషులుగా తేల్చింది.

## దేవాదాయ శాఖలో ఈ-ఆఫీసు సర్వీసును ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ

### ఇక పారదర్శకంగా ఫైళ్ల క్లియరెన్స్

**హైదరాబాద్ :** తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖలో ఫైల్స్ క్లియరెన్స్ పనితీరును వేగవంతం చేసేందుకు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ ప్రాధాన్యతనిస్తున్నారు. గురువారం తెలంగాణ సచివాలయంలో దేవాదాయ శాఖకు సంబంధించి ప్రధాన కార్యాలయం కమిషనరేట్‌లో ఈ-ఆఫీస్ సర్వీసును మంత్రి ప్రారంభించారు. ఈ కొత్త విధానం ద్వారా దేవాదాయ శాఖ ప్రధాన కార్యాలయంలో పెండింగ్ ఫైల్ వ్యవహారాలు వేగంగా, పారదర్శకంగా ముందుకు వెళ్ళనున్నాయి. ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, కమిషనర్ ఎస్. వెంకటరావు తదితరులు ఉన్నారు.పాలనా సంస్కరణలకు ఊతంఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ఈ-ఆఫీస్ వల్ల దేవాదాయ శాఖలో సంస్కరణలు జరుగుతాయని, ఇదొక గొప్ప ముందడుగు అని మంత్రి సురేఖ పేర్కొన్నారు. ఈ-ఆఫీసు ద్వారా ఫైల్స్ త్వరగా, ఆలస్యం లేకుండా క్లియర్ చేయవచ్చన్నారు. డిజిటల్‌గా అన్నీ ట్రాక్ అవుతాయన్న కారణంగా సిబ్బంది మధ్య అపోహలు ఉండవన్నారు. అలాగే, ఫైల్స్ మాయం కావడం, తడిసిపోవడం, దొంగతనం లేదా అగ్ని ప్రమాదాల్లో నష్టం చెందడం లాంటి సమస్యలు ఉండవన్నారు. ఎక్కడినుంచైనా, ఎప్పుడైనా ఫైల్స్ క్లియర్ చేసే అవకాశం ఉంటుందని వివరించారు. ఉన్నతాధికారులు, ఈ-ఆఫీసు వల్ల వారి కార్యాలయాల్లో భౌతికంగా ఉండాల్సిన అవసరం లేదన్నారు. అత్యవసర ఫైల్స్‌ను ప్రత్యేకంగా గుర్తించేందుకు ట్యాగ్ చేయవచ్చని తెలిపారు. కొద్ది రోజుల్లో యాదగిరిగుట్ట టెంపుల్ సర్వీసులను కూడా డిజిటలైజ్ చేస్తామని, అనంతరం రాష్ట్రంలోని 30 పెద్ద దేవస్థానాలల్లో ఈ ఆఫీసు సర్వీసులు వినియోగిస్తామన్నారు. దీంతోపాటు పీఏలు, సీసీలు లాంటి మధ్యవర్తుల జోక్యం చాలా తక్కువవుతుందన్నారు. ఈ-ఆఫీస్ సాఫ్ట్‌వేర్‌ను నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్ అభివృద్ధి చేసిందని శైలజా రామయ్యర్ తెలిపారు. దీంతోపాటు అప్లికేషన్ నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఉండబోవని, పారదర్శకతకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఈ ప్రారంభ కార్యక్రమానికి ఎన్ఐసీ జాయింట్ డైరెక్టర్ రాఘవాచారి, టెక్నికల్ మేనేజర్ సవిత హాజరయ్యారు.ఈ-ఆఫీసు ద్వారా కారుణ్య నియామకానికి మంత్రి సురేఖ ఆమోదంఈ-ఆఫీసు ప్రారంభోత్సవంలో భాగంగా మంత్రి కొండా సురేఖ మొదటి ఫైల్‌ను ఈ-అప్లికేషన్ ద్వారా ఆమోదించారు. ఒక కారుణ్య నియామక ప్రక్రియను పూర్తి చేశారు. నవీన్ కుమార్ అనే వ్యక్తికి తన తండ్రి మరణించగా దేవాదాయ శాఖలో ప్రభుత్వ ఉద్యోగాన్ని మంత్రి సురేఖ మంజూరు చేశారు. ఈ-ఆఫీసు ప్రక్రియను విజయవంతంగా చేసినందుకు దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. వెంకటరావును మంత్రి అభినందించారు. గత 15 రోజులుగా కమిషనర్ స్వయంగా కంప్యూటరైజేషన్ పనులను పర్యవేక్షించారని కొనియాడారు. ప్రతి సిబ్బందికి తగిన శిక్షణ కల్పించారని, ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలులోకి రావడంలో ఆయన కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు.

మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# థాయ్‌లాండ్, కంబోడియా మధ్య రాజీ



తక్షణమే బేషరతుగా సరిహద్దు ఘర్షణలను నిలిపివేయాలని థాయ్‌లాండ్, కంబోడియాలు కీలక నిర్ణయానికి వచ్చాయి. మలేసియా మధ్యవర్తిత్వంతో ఇరు పక్షాల నేతల మధ్య పుత్రజయ్‌లో సమావేశం జరిగింది. కాల్పుల, ఘర్షణల విరమణకు ఇరుదేశాల అంగీకారంతో ఇన్ని రోజులుగా సాగుతున్న భీకర పరస్పర కాల్పులకు తెరపడనుంది. అమెరికా అధ్యక్షులు ట్రంప్ ఇక్కడి ఘర్షణపై తీవ్రంగా స్పందించారు. అవసరం అయితే తాను జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ దశలోనే మలేసియా చొరవ తీసుకుని ఇరుపక్షాల మధ్య రాజీ చర్చలకు దిగింది. వెంటనే కాల్పుల విరమణకు రెండు దేశాలూ అంగీకరించడం ప్రధాన విషయం అని మలేసియా ప్రధాని అన్వర్ ఇబ్రహీం సోమవారం తెలిపారు. ఆయన ఆగ్నేయాసియా దేశాల ప్రాంతీయ కూటమి తరఫున సంప్రదింపులకు సారథ్యం వహించారు. నిర్మోహమాట చర్చల తరువాత ఘర్షణను వీడాలని నిర్ణయం జరిగింది. దీనితో సరిహద్దు గ్రామాలలో శాంతి స్థాపనకు, సాధారణ పరిస్థితుల పునరుద్ధరణకు వీలేర్పడిందని ఇబ్రహీం తెలిపారు.

# నిమిషా ప్రియా కేసులో కీలక మలుపు



యెమెన్‌లో మరణ శిక్ష ఎదుర్కొంటున్న భారతీయ నర్సు నిమిషా ప్రియా కేసు మరోసారి మలుపు తిరిగింది. ఆమెకు విధించిన ఉరిశిక్షను రద్దు చేశారన్న వార్తలు ఇటీవల వెలుగులోకి వచ్చాయి. అయితే, ఆ వార్తల్లో వాస్తవం లేదని కేంద్ర ప్రభుత్వ వర్గాలు స్పష్టంగా చెప్పినట్లుగా మంగళవారం విదేశాంగ శాఖ వర్గాలు వెల్లడించాయి. నిమిష ప్రియ ఉరిశిక్ష యథాతథంగా కొనసాగుతుందనీ, ఇప్పటి వరకు ఉరిశిక్ష రద్దు కాలేదని స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై సోమవారం అర్ధరాత్రి భారత గ్రాండ్ ముఫ్తీ, సున్నీ మతపరమైన నాయకుడు కాంతపురం ఏపీ అబూబకర్ ముస్లియార్ కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. అందులో,యెమెన్ అధికారులు నిమిష ప్రియ ఉరిశిక్షను రద్దు చేయాలని నిర్ణయించారని పేర్కొన్నారు. భారత గ్రాండ్ ముఫ్తీ చేసిన విజ్ఞప్తికి స్పందనగా యెమెన్‌లో ప్రసిద్ధ సూఫీ పండితుడు షేక్ హబీబ్ ఒమర్ బిన్ హఫీజ్ ప్రత్యేకంగా ఒక చర్చల బృందాన్ని నియమించారని తెలిపారు. ఈ బఅందం యెమెన్ ప్రభుత్వంతో పాటు, ఇతర అంతర్జాతీయ వేదికలపై కూడా మధ్యవర్తిత్వం చేసినట్లు పేర్కొన్నారు. ఫలితంగా చర్చలు విజయవంతమై, అధికారులు ఉరిశిక్షను ఉపసంహరించేందుకు అంగీకరించారని ఆ కార్యాలయం ప్రకటించింది. అయితే, దీనిపై విదేశాంగ శాఖ వర్గాలు స్పందిస్తూ, కొందరి నుంచి వచ్చిన సమాచారం పూర్తిగా నిరాధారమని చెప్పారు. ఈ వ్యవహారంపై యెమెన్ నుంచి భారత ప్రభుత్వానికి ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక సమాచారం అందలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో నిమిష ప్రియ కేసు పరిస్థితి తిరిగి ప్రారంభ స్థాయికి వచ్చినట్లయింది.

# గాజాపై దాడుల్లో 55మంది మృతి

గాజాలో అన్నార్తుల ఆకలి కేకలపై ఇజ్రాయిల్ కర్కశంగా వ్యవహరిస్తూ జరుపుతున్న దాడుల్లో తాజాగా సోమవారం 55మంది పాలస్తీనియన్లు మరణించారని స్థానిక ఆరోగ్య శాఖాధికారులు తెలిపారు. వీరిలో ఆహార కేంద్రాల వద్ద జరిగిన కాల్పుల్లో మరణించినవారు 17మంది కాగా అనేకమంది గాయపడ్డారు. గాజాలో మానవతా సంక్షోభం దుర్భరంగా మారిన నేపథ్యంలో, ప్రపంచవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న తరుణంలో ఇజ్రాయిల్ ఆహార సాయంపై అమలవుతున్న ఆంక్షలను ఆదివారం కొద్దిగా సడలించింది. ఆహార సరఫరా మెరుగవడానికి గానూ గాజా నగరం, డేర్ అల్ బాలాహ్, మౌవసి ప్రాంతాల్లో రోజుకు 10గంటల పాటు మిలటరీ ఆపరేషన్లకు విరామం ఇవ్వనున్నట్లు ఇజ్రాయిల్ ఆదివారం ప్రకటించింది. తదుపరి సమాచారం ఇచ్చేవరకు ఇది అమలవుతుందని తెలిపింది. సాయం అందేందుకు సురక్షితమైన మార్గాలను కూడా కొన్నింటిని నిర్దేశించింది. మానవతా సాయం అందేందుకు తీసుకుంటున్న కొత్త చర్యలతో పాటూ తమ మిలటరీ ఆపరేషన్లు కొనసాగుతాయని ప్రకటించింది. అయితే తాజా దాడుల గురించి మిలటరీ వెంటనే ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. ఉదయం 10గంటల నుండి రాత్రి 8గంటలవరకు కాల్పులకు విరామం వుంటుందని ప్రకటించింది.

# ఘోర రోడ్డు ప్రమాదం..18 మంది మృతి



జార్ఖండ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కన్వరియాలతో వెళ్తున్న బస్సు.. గ్యాస్ సిలిండర్ల వాహనాన్ని ఢీకొన్నది. మంగళవారం ఉదయం 4.30 నిమిషాలకు దేవఘర్‌లో ఈ దుర్ఘటన జరిగింది. ఈ ప్రమాదంలో సుమారు 18 మంది మృతిచెందారని బీజేపీ ఎంపీ నిశికాంత్ దూబే పేర్కొన్నారు. దుమ్కా జోన్ ఐజీ శైలేంద్ర కుమార్ సిన్హా మాట్లాడుతూ.. 32 సీట్లు ఉన్న బస్సులో కన్వరియాలు వెళ్తున్నట్లు తెలిపారు. మోహన్‌పురా పోలీసు స్టేషన్ పరిధిలోని జామునియా అటవీ ప్రాంతంలో ఈ ప్రమాదం జరిగింది. ట్రాఫిక్ డిప్యూటీ ఎస్పీ లక్ష్మణ్ ప్రసాద్ మాట్లాడుతూ ప్రమాదంలో కనీసం 9 మంది మృతిచెందారని, గాయపడ్డవారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. తన లోక్‌సభ నియోజకవర్గం దేవఘర్‌లో శ్రావణమాసం సందర్భంగా కన్వర్ యాత్ చేస్తున్న 18 మంది భక్తులు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లు ఎంపీ దూబే తెలిపారు. గాయపడ్డవారిని తొలుత మోహన్‌పుర కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు , ఆ తర్వాత దేవఘర్ సదర్ ఆస్పత్రికి తరలించారు. మృతిచెందిన వారి ఐడెంటిటీ ఇంకా వెల్లడించలేదు. ప్రమాదంలో కనీసం 20 మంది యాత్రికులకు తీవ్ర గాయాలైనట్లు చెబుతున్నారు.

# బీహార్‌లో 65 లక్షల ఓట్లు గల్లంతు

**న్యూఢిల్లీ :** అనుకున్నంతా అయింది. ప్రతిపక్షాల ఆరోపణలు వాస్తవమేనని తేలింది. బీహార్‌లో ఓ పథకం ప్రకారం పెద్ద ఎత్తున ఓటర్లను తొలగించేందుకే ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)ను చేపట్టారంటూ వస్తున్న విమర్శలకు ఊతమిస్తూ ఆ రాష్ట్రంలోని 65 లక్షల మంది ఓటర్ల ఓటు హక్కును తొలగిస్తున్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. గడువు ముగిసే సమయానికి 91.6 శాతం మంది ఓటర్లు తమ ఎన్యూమరేషన్ పత్రాలు సమర్పించారని తెలిపింది. రాష్ట్రంలో 7.8 కోట్ల మంది ఓటర్లు ఉండగా వారిలో 7.2 కోట్ల మంది అవసరమైన పత్రాలు అందజేశారని చెప్పింది. దీంతో జూలై జాబితాలలో పేరున్న 65 లక్షల మంది ఓటర్లను ఆగస్ట్ 1న ప్రచురించే ముసాయిదా జాబితాల నుంచి తొలగిస్తామని స్పష్టం చేసింది. 2.8 శాతం ఓటర్లు (22 లక్షలు) చనిపోయారని, 4.5 శాతం ఓటర్లు (26 లక్షలు) శాశ్వతంగా వెళ్లిపోయారని, 0.8 శాతం ఓటర్ల (ఏడు లక్షలు) పేర్లు ఒకటి కంటే ఎక్కువ చోట్ల నమోదై ఉన్నదని తెలియజేసింది. ఓటర్లు అందజేసిన పత్రాలను ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ అధికారులు లేదా అసిస్టెంట్ ఎలక్టొరల్ రిజిస్ట్రేషన్ అధికారులు పరిశీలించాల్సి ఉంది. ఈ పని ఆగస్ట్ 1వ తేదీతో పూర్తయిన తర్వాత 65 లక్షల మంది ఓటర్ల వాస్తవ పరిస్థితి ఏమిటన్నది తెలుస్తుందని ఈసీ ఒక ప్రకటనలో పేర్కొంది. అయితే ఆగస్ట్ 1 నుంచి సెప్టెంబర్ 1వ తేదీ వరకూ క్లెయిములు, అభ్యంతరాలు స్వీకరిస్తామని, ఆ సమయంలో నిజమైన ఓటర్లు తిరిగి ఎన్నికల జాబితాలో పేర్లు నమోదు చేసుకోవచ్చునని తెలిపింది. బీహార్ నుంచి వలస వెళ్లిన కార్మికులను ఓటర్ల జాబితాల నుంచి తొలగించబోమని, ఇప్పటికే 246 వార్తా పత్రికలలో హిందీలో ప్రకటనలు ఇచ్చామని, వలసదారులను గుర్తించాలంటూ అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను కోరామని వివరించింది. 16 లక్షల మంది వలస కార్మికులు ఆన్‌లైన్‌లో ఎన్యూమరేషన్ పత్రాలు పూర్తి చేశారని, 13 లక్షల మంది పత్రాలను డౌన్‌లోడ్ చేసుకున్నారని చెప్పింది. ఓటర్ల జాబితాలో పేర్లు నమోదు చేసుకునేందుకు అర్హులైన వారికి నెల రోజుల సమయం ఇస్తున్నామని, అలాంటప్పుడు ఆందోళన చెందాల్సిన అవసరం ఏముందని ఎన్నికల కమిషన్ ప్రశ్నించింది. అన్ని ప్రధాన రాజకీయ పార్టీలు బూత్ స్థాయి ఏజెంట్లను (బీఎల్ఏలు) నియమించుకున్నాయని, వాస్తవానికి వారి సంఖ్య 16 శాతం పెరిగిందని తెలిపింది. సీపీఐ (ఎం), కాంగ్రెస్ పార్టీలు బీఎల్ఏల నియామకాన్ని వంద శాతానికి పైగా పెంచుకున్నాయని చెప్పింది.

# పాకిస్థాన్‌లో రోడ్డు ప్రమాదంలో 10 మంది మృతి



పాకిస్థాన్‌లో ఆదివారం జరిగిన బస్సు రోడ్డు ప్రమాదంలో కనీసం పది మంది మృతి చెందగా, 30 మందికిపైగా గాయపడ్డారని అధికారులు తెలిపారు. 40 మంది ప్రయాణీకులతో ఇస్లామాబాద్ నుంచి లాహోర్‌కు వెళుతున్న బస్సు పంజాబ్ ప్రాంతానికి చెందిన చక్‌వాల్ జిల్లాలోని బాల్‌కస్సర్ వద్ద లోయలో పడిపోయింది. టైరు పేలిపోవడంతో బస్సు డ్రయివర్ అదుపు తప్పాడని, దాంతో బస్సు బోల్తా కొట్టిందని అత్యవసర సేవల విభాగం ప్రతినిధి తెలిపారు. చక్‌వాల్ జిల్లా హెల్త్ అథారిటీ(డిహెచ్ఎ) చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సయీద్ అఖ్తర్ తన ప్రకటనలో 'తొమ్మిది మంది చనిపోయారు, 30 మంది గాయపడ్డారు' అని పేర్కొన్నారు. చనిపోయినవారిలో ఎనిమిది మంది అక్కడికక్కడే చనిపోగా, ఒక్కరు మాత్రం చక్‌వాల్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. పాకిస్థాన్‌లో నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, రోడ్డు కండిషన్ పేలవంగా ఉండడం వల్ల తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటాయన్నది గమనార్హం.

# కాల్పుల కలకలం.. ఐదుగురు దుర్మరణం



న్యూయార్క్‌లో కాల్పులు కలకలం సృష్టించింది. అక్కడి కాలమానం ప్రకారం సాయంత్రం 6.30కి ఈ ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. మిడ్‌టౌన్ మాన్‌హట్టన్ లోని 345 పార్క్ అవెన్యూలో ఎన్ఎఫ్ఎల్, బ్లాక్‌స్టోన్ వంటి ప్రముఖ కార్పొరేట్ ఆఫీసులు ఉన్న స్కైస్క్రాపర్‌లో ఓ గన్‌మెన్ విచక్షణా రహితంగా కాల్పులు జరిపాడు. ఈ దుర్ఘటనలో ఒక పోలీసు అధికారి పాటు అనుమానితుడితో సహా ఐదుగురు మరణించినట్లుగా పోలీసు ఉన్నతాధికారులు పేర్కొన్నారు. కాల్పులు జరిపిన వ్యక్తి తనకు తానుగా గన్ పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో పెట్టుకుని కాల్చుకున్నట్లుగా తెలుస్తోంది. ఎన్‌వైపీడీ కమిషనర్ జెస్సికా టిష్ మాట్లాడుతూ.. ఒక లాంగ్ రైఫిల్ క్యారీ చేసిన గన్‌మన్ కాల్పుల జరిపినట్లుగా గుర్తించామని అన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన మరో వ్యక్తి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. కాల్పులుపై న్యూయార్క్ నగర మేయర్ ఎరిక్ ఆడమ్స్ '�శ' వేదికగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోస్ట్ చేశారు. ప్రస్తుతం మిడ్‌టౌన్‌లో యాక్టివ్ షూటర్ ఇన్వెస్టిగేషన్ జరుగుతోందని అన్నారు. ఎవరైనా పార్క్ అవెన్యూ, ఈస్ట్ 51 స్ట్రీట్ సమీపంలో ఉంటే, తగిన భద్రతా జాగ్రత్తలు తీసుకోవాలని, బయటకు వెళ్లవద్దని ఎరిక్ ఆడమ్స్ ట్వీట్ చేశారు.

# సుంకాలపై దిగొచ్చిన ట్రంప్



ఎట్టకేలకు యూరోపియన్ యూనియన్‌తో అమెరికా వాణిజ్య ఒప్పందం కుదుర్చుకుంది. పలు ఈయూ ఉత్పత్తులపై పదిహేను శాతం దిగుమతి సుంకం విధించింది. ఈయూపై 30 శాతం సుంకాలు విధిస్తానంటూ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గతంలో బెదిరించారు. అయితే ఇప్పుడు దిగివచ్చి టారిఫ్‌ను పదిహేను శాతానికి పరిమితం చేశారు. ఫలితంగా అమెరికా, ఈయూ మధ్య వాణిజ్య యుద్ధ ప్రమాదం తప్పింది. ప్రపంచ వాణిజ్యంలో ఈ రెండు పక్షాల వాటా దాదాపు మూడో వంతు ఉన్న నేపథ్యంలో ఈ ఒప్పందం ప్రాధాన్యత సంతరించుకుంది. పశ్చిమ స్కాట్లాండ్‌లో ట్రంప్‌నకు చెందిన అత్యంత విలాసవంతమైన గోల్ఫ్ కోర్సులో ఆయనకు, యూరోపియన్ యూనియన్ అధ్యక్షుడు ఉర్సులా వన్ డర్ లెయాన్‌కు మధ్య ఆదివారం ఒప్పందం కుదిరింది.ఈ విషయాన్ని ఇరువురు నేతలు ప్రకటించారు. వాణిజ్య ఒప్పందంపై ఇరు పక్షాల మధ్య అనేక నెలలుగా చర్చలు జరుగుతున్నాయి. చివరికి ఎట్టకేలకు గోల్ఫ్ కోర్సులో గంట సేపు జరిగిన సంప్రదింపుల కారణంగా అంగీకారం కుదిరింది. తాను కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాలలో ఇదే అతి పెద్దదని ట్రంప్ వ్యాఖ్యానించారు. అమెరికాలో 600 బిలియన్ డాలర్లు పెట్టుబడి పెట్టాలని ఈయూ యోచించడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ పెట్టుబడులతో అమెరికా ఇంధన, సైనిక పరికరాల కొనుగోళ్లు నాటకీయంగా పెరుగుతాయి. గత వారం జపాన్‌తో కుదుర్చుకున్న 550 బిలియన్ డాలర్ల ఒప్పందంతో పోలిస్తే ఇదే పెద్దదని ట్రంప్ చెప్పారు. అమెరికా ఎగుమతుల విషయంలో అన్యాయంగా వ్యవహరించారని, ఇప్పుడు ఈ ఒప్పందంతో అట్లాంటిక్ సముద్రం సమీపంలో లేదా సరిహద్దున ఉన్న దేశాల మధ్య సంబంధాలు విస్తృతమవుతాయని తెలిపారు.

# ఢిల్లీకి రెడ్ అలర్ట్

**న్యూఢిల్లీ :** దేశ రాజధాని ఢిల్లీని భారీ వర్షాలు ముంచెత్తాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోతగా వర్షం కురుస్తోంది. ఢిల్లీ అంతటా కారు మేఘాలు కమ్ముకున్నాయి. ఉదయం నుంచే చీకట్లు అలుముకున్నాయి. రహదారులు జలమయం అయ్యాయి. ఉదయాన్నే ఉద్యోగులకు వెళ్లే వారంతా తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఇక వాహనదారులు కూడా తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొన్నారు. ఇక భారీ వర్షం కారణంగా విమాన రాకపోకలకు అంతరాయం కలిగింది. ప్రమాణాల్లో మార్పులు.. చేర్పులు ఉంటాయని విమానయాన సంస్థలు ప్రయాణికులకు హెచ్చరికలు జారీ చేశాయి. ఈదురుగాలుల కారణంగా విమాన కార్యకలాపాల్లో ఇబ్బందులుంటాయని ఎయిరిండియా తెలిపింది. ఇదిలా ఉంటే ఢిల్లీకి కేంద్ర వాతావరణ శాఖ రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఢిల్లీ అంతటా, ఎన్‌సీఆర్ తూర్పు ప్రాంతాలకు అలర్ట్ జారీ చేసింది. రాబోయే గంట లేదా రెండు గంటల్లో తీవ్రమైన వర్షాలు కురిసే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చింది.

# అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం..

అండమాన్ నికోబార్ దీవుల్లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం అర్ధరాత్రి ఎవరూ ఊహించని విధంగా ఒక్కసారిగా భూ ప్రకంపణలు చోటు చేసుకున్నాయి. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 6.3 నమోదైనట్లు నేషనల్ సెంటర్ ఫర్ సిస్మాలజీ స్పష్టం చేసింది. జులై 29 రాత్రి 12: 11 గంటల ప్రాంతంలో కాంప్‌బెల్ బే నుంచి 62 కి.మీ. పశ్చిమ-నైరుతి దిశలో, భూమి ఉపరితలం నుండి 10 కి.మీ. లోతులో సంభవించినట్లు చీజూ తెలిపింది. హిందూ మహాసముద్రంలో, అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలో భూకంప కేంద్రం ఉండగా.. అప్రమత్తం అయిన అధికారులు సునామీ హెచ్చరికలు జారీ చేశారు. అయితే ఈ సునామీ హెచ్చరికలతో భారత్ కు ఎటువంటి ఇబ్బంది కలగదని సునామీ ఎర్లీ వార్నింగ్ సెంటర్ స్పష్టం చేసింది. అర్ధరాత్రి వచ్చిన ఈ భూకంపం వల్ల స్థానిక ప్రజలు ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు. అయితే దీని వల్ల ఎటువంటి ఆస్తి, ప్రాణ నష్టం జరిగినట్లు సమాచారం అందుబాటులోకి రాలేదు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమిపూజ చేసిన మాజీ మంత్రి




**జగిత్యాల రూరల్ (మన వెలుగు) ఆగస్టు 01 :** జగిత్యాల రూరల్ మండలం నర్సింగాపూర్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు కీ శే. జలపతి రెడ్డి సతీమణి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు కవిత మరియు శ్రీలత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ భూమి పూజలో మాజీ మంత్రి జీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేని విధంగా గృహ నిర్మాణ కార్యక్రమానికి ప్రాధాన్యత ఇవ్వబడే విధంగా ప్రతి నియోజకవర్గంలో 3500 ఇండ్లు నిర్వహణ చేపట్టే విధంగా రాష్ట్రంలో నాలుగు లక్షల ఇండ్ల నిర్మాణం ఈ సంవత్సరం చేప్పట్టబడడం హర్షించదగ్గ విషయం తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ గత దశాబ్ద కాలం టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో గృహ నిర్మాణ కార్యక్రమాన్ని పూర్తిగా నిర్వీర్యం చేయడం జరిగింది.ఒక విధంగా గృహ నిర్మాణ కార్యక్రమం కనుమరుగైందని చెప్పక తప్పదు గృహ నిర్మాణ శాకనే రద్దు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం గృహ నిర్మాణ శాఖని పున నిర్మాణం చేయడంతో పాటుగా 2025 -2026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నాలుగు లక్షల నిర్మాణ కార్యక్రమం చేపట్ట జరగడం కాబోయే మూడు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద వర్గాలు ఎవరు ఉండకూడదు అనే ప్రణాళికతో స్యాచిరేషన్ ప్రాతిపదికన అందరిని ఇంటి వారిని చేయాలని లక్ష్యంతోని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ముందుకు పోవడం హర్షించదగ్గ విషయం అభినందించ దగ్గ విషయం ప్రభుత్వం ఏ కార్యక్రమం చేపట్టిన గాని స్యాచిరేషన్ ప్రాతిపదికన లబ్దిదారులను ఎంపిక చేయడం జరుగుతుంది.రేషన్ కార్డు ప్రక్రియ గత దశాబ్దా కాలంలో రేషన్ కార్డు మంజూరు చేపట్టడం జరగలేదు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రేషన్ కార్డు లేని ఎవరు అయిన గాని అర్హత ప్రాతిపదికన మంజూరు చేయడం జరిగింది.సన్న బియ్యం పంపిణీ కానీ నిరుపేద వర్గాలకు గృహ అవసరాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ సౌకర్యం మహిళలకు ఉచిత రవాణా 500 రూపాయలకే గ్యాస్ పంపిణీ దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాలు ఏవైనా అర్హత కలిగిన వారందరికీ కల్పించాలని లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు పోవడం జరుగుతుంది.ఇల్లు లేనటువంటి నిరుపేద వర్గాలను గుర్తించి నిర్మాణ కార్యక్రమాలు ఆరంభింప చేయడానికి కార్యక్రమం చేపట్టడం జరిగింది.ప్రభుత్వ కార్యక్రమాలు అన్నీ కూడా సత్ఫలితాలు చెందబడే విధంగా నర్సింగాపూర్ గ్రామం పర్యావరణా నికి పెట్టని కోటగా భావించాలి పర్యావరణ పరిరక్షణ కూడా అత్యంత ప్రాధాన్యత సాధించుకున్నది పర్యావరణాన్ని కాపాడుకోవడానికి అందరూ కూడా ప్రభుత్వ స్థలాలు కూడా అన్యాకాంతం కాకుండా కాపాడుకునే బాధ్యత మనందరి పైన ఉన్నది ప్రభుత్వ స్థలాలు కాపాడుకోవ డంతో పాటు పర్యావరణాన్నీ కాపాడుకోవడం కూడా మన పై బాధ్యత ఉన్నది వారి వెంట. కాంగ్రెస్ పార్టీ మండల మరియు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గాజంగి నందన్న , జున్ను రాజేందర్ , శ్రీ రాముల గంగాధర్ , కాంగ్రెస్ నాయకులు శీలం సురేందర్ , మంగలారపు మైపాల్ , మాజీ ఎంపీపీ మహేష్ , కేతిరెడ్డి సత్తిరెడ్డి , గంట మన్మోహన్ , వంశీ , శంకర్ , మల్లరెడ్డి , తిరుపతి రావు లవంగా లచ్చాం తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఇంజనీరింగ్ కాలేజీని ప్రకటిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ

## - జిల్లా ప్రజల ఆకాంక్ష,విద్యార్థుల పోరాట ఫలితం ఇంజనీరింగ్ కళాశాల




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** నిజామాబాద్ జిల్లాకు ఇంజనీరింగ్ కాలేజీని ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తూ నిజామాబాద్ నగరంలో పత్రిక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్కగణేష్, మాట్లాడుతూ,నిజామాబాద్ జిల్లా ప్రజల ఆకాంక్ష,విద్యార్థుల పోరాట విజయమని తెలిపారు. తెలంగాణ యూనివర్సిటీకి ఇంజనీరింగ్ కాలేజీ రావడం జిల్లాలోని విద్యార్థులకే కాకుండా, చుట్టుపక్కల ఉన్న జిల్లాల విద్యార్థులకు కూడా ఎంతో మేలు జరుగుతుందని అన్నారు.పేద మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు టెక్నికల్, ఉన్నత విద్యకు దూరం అవుతున్నారని,ఉమ్మడి నిజామాబాద్,ఆదిలాబాద్ జిల్లాల విద్యార్థులకు ఇంజనీరింగ్ విద్య అందుబాటులో ఉండాలని కొన్ని సంవత్సరాలుగా పి డి ఎస్ యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తూ వస్తున్నదన్నారు.నగరంలో ర్యాలీలు, నిరసన ప్రదర్శనలు చేసిందన్నారు. ఎమ్మెల్యే,మంత్రులు,ప్రభుత్వ సలహాదారులు,జిల్లా కలెక్టర్లకు, విద్యాశాఖ కార్యదర్శి మరియు ఉన్నత విద్యా మండలి చైర్మన్ లకు, రాష్ట్ర విద్య కమిషన్ చైర్మన్లకు అనేకమార్లు విన్నవించడం జరిగిందన్నారు. ఎట్టకేలకు ఇంజనీరింగ్ కళాశాలను మంజూరు చేయడం,వెంటనే తరగతులు ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యంగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, రిజిస్ట్రార్లకు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మీడియా మిత్రులకు ఉద్యమాభినందనలు తెలియజేసారు.ఇంజనీరింగ్ కోర్సులకు సరిపడా ఫ్యాకల్టీ,మౌలిక సదుపాయాలను కల్పించేలా యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని కోరినారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నగర నాయకులు నసీర్, సృజన్, వివేక్,హర్షిత్,చరణ్ తేజ, శీను, సాయి, విజయ్, గణేష్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలంటే చిన్న చూపెందుకు...?

## - ఆవేదన వ్యక్తం చేసిన మాజీ జర్నలిస్ట్ కంకణాల రాజేశ్వర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** అధికారిక కార్యక్రమాలసమాచారాన్ని దాదాపు అన్ని పత్రికలకు అందజేసేట్లు అధికారులు వ్యవహరించాలి. కొన్ని తమకు అనుకూలమైన పత్రికల వారికే సమాచారం ఇచ్చి చేతులు దులుపుకోవడం సమంజసం కాదు. వార్తలో దమ్ముండాలే కానీ అది ఏ పత్రిక అనేది అవసరం లేదు. చిన్న పత్రికల్లో ఈ పేపర్లలో వచ్చిన వార్తలు సైతం అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో స్క్రాప్ బుక్ లో పొందుపరచాలి. తక్షణమే స్పందించాలి. విచారణ చేపట్టాలి. పత్రికలకు సర్క్యులేషన్ మాత్రమే ముఖ్యం కాదు. అధికార పార్టీకి అనుకూలంగా వ్రాస్తేనే అది వార్త కాదు. వార్త వార్త లాగే ఉండాలి. పత్రిక ప్రమాణాలే వార్తలకు శ్వాస. జర్నలిస్ట్ లను గౌరవించాలి. జర్నలిస్టులు సైతం గౌరవింపబడేట్లు వ్యవహరించాలి. ఒక వార్త కొరకై కార్యాలయానికి వచ్చి సేకరించుకొని వెళ్లిన తర్వాత అట్టి జర్నలిస్ట్ పై నెగటివ్ గా మాట్లాడే అధికారులు మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు కోకొల్లలుగా ఉన్నారు. అట్లాంటి అధికారుల తీరు మారాలి. తగిన విధంగా స్పందించాలి. చిన్న చూపుతో చూడరాదు. జర్నలిస్టుల భావజాల శక్తి యుక్తుల్ని బేరీజు వేసుకోవాలి. ఈ పేపర్లను కూడా గౌరవించి ఆదరించాలి. చిన్న పత్రికలన్నా,ఈ పేపర్లన్నా కొన్ని కార్యాలయాలలో అధికారులు చులకన భావంతో చూస్తున్నారు. జిల్లాస్థాయిలో అధికారికంగా జరిగే కార్యక్రమాలు చూసే జిల్లా ప్రజా సంబంధాల అధికారి (డిపిఆర్ఓ) పక్షపాత ధోరణితో చూడకుండా పారదర్శకంగా వ్యవహరించాలి. అలా కాకుండా రాష్ట్రంలో తగిన సమాచారం ఇవ్వని డిపిఆర్ఓ లు అక్కడక్కడా కొందరు ఉన్నారు. చులకన భావంతో చూసే అధికారులు చాలామంది ఉన్నారు. అట్లాంటి వారి తీరు మారాలి. ఒకరి పట్ల ఒకరు గౌరవ మర్యాదలతో మెదులుకోవాలి. గ్రామస్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు అన్ని రకాల అధికారులు, కేంద్ర రాష్ట్ర, ప్రభుత్వాలు చిన్న పత్రికల జర్నలిస్టులకు, ఈ పేపర్ ల జర్నలిస్టులకు సముచిత స్థానం కల్పించాలి. ప్రకటనలు సైతం అన్ని పత్రికలకు, ఈ పేపర్లకు కూడా ఇచ్చినట్లయితే సహకరించిన వారవుతారు.

# భూభారతి దరఖాస్తుల పరిష్కారంలో తాత్సారం తగదు

## - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

## - నవీపేట్ లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన జిల్లా పాలనాధికారి






**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటదివెంట అర్జీలను పరిష్కరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి ఆదేశించారు. శుక్రవారం ఆయన నవీపేట్ మండల కేంద్రంలో విస్తృత తనిఖీలు నిర్వహించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్, అంగన్వాడి కేంద్రం, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు, వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్, ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను, వెటర్నరీ సెంటర్, తహసిల్ ఆఫీసు తదితర కార్యాలయాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్, భూభారతి రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులపై ఒక్కో గ్రామం వారీగా తహసిల్దార్, ఇతర సిబ్బందితో సమీక్ష జరిపారు. వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి, ఎంత మందికి నోటీసులు ఇచ్చారు, క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆశించిన రీతిలో దరఖాస్తుల పరిష్కారం జరగడం లేదని ఈ సందర్భంగా కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పదేపదే చెబుతున్నప్పటికీ, అర్జీల పరిష్కారంలో జాప్యం ఎందుకు జరుగుతోందని నిలదీశారు. రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ, వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. అంతకుముందు సీ.హెచ్.సీని సందర్శించిన కలెక్టర్, ఓపీ రిజిస్ట్రేషన్ కౌంటర్ , ల్యాబ్, ఇన్ పేషంట్ వార్డు, వ్యాక్సినేషన్ రూమ్, ఆయుష్ విభాగం, ప్రసూతి గది, ఫార్మసీ, ఆపరేషన్ థియేటర్, ల్యాబ్ తదితర విభాగాలను తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్ తో పాటు, విధుల్లో ఉన్న సిబ్బంది హాజరును పరిశీలించారు. సీ.హెచ్.సీ పనితీరు, నిర్వహణ, అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఔషదాల గురించి ఆరా తీశారు. సీ.హెచ్.సీ ద్వారా రౌండ్ ది క్లాక్ సేవలు అందించాలని, సాధారణ ప్రసవాల సంఖ్య గణనీయంగా పెంచాలని, అన్ని గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. వ్యాక్సినేషన్, గర్భిణీలకు క్రమం తప్పకుండా నిర్వహించే పరీక్షలను నూటికి నూరు శాతం జరిగేలా పర్యవేక్షణ జరపాలని వైద్యాధి కారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ అంగన్వాడీ సెంటర్ ను సందర్శించి, అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించాలని, కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. పిల్లలకు పూర్వ ప్రాథమిక విద్యా కార్యక్రమాలను నిర్వహిస్తున్న తీరును పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నవీపేట, దర్యాపూర్ లలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ సందర్శించి, మధ్యాహ్న భోజనం నాణ్యతను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు ఉండాలని, పరిశుభ్రతను పాటించాలని ఆదేశించారు. దర్యాపూర్ స్కూల్ ఆవరణలో నిరుపయోగంగా శిధిలావస్థలో ఉన్న భవనాలను కూల్చివేయించాలని, ప్రహరీ గోడ, బాలికల టాయిలెట్స్ మరమ్మతులు తదితర మౌలిక సదుపాయాల కోసం అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ ద్వారా ప్రతిపాదనలు సమర్పించాలని హెచ్.ఎంకు సూచించారు. బడికి ఆనుకుని నివాసాలు కలిగి ఉన్న పలువురు స్థానికులు పాఠశాల వెనుక భాగంలోని ఆవరణలో చెత్తాచెదారం, వ్యర్థాలు వేస్తున్నారని గమనించిన కలెక్టర్, పంచాయతీ కార్యదర్శిని పిలిపించుకుని బడి ఆవరణను శుభ్రం చేయించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో చెత్త వేయకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. అక్కడి నుండి కలెక్టర్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఎరువుల గోడౌన్ ను, ఇతర ప్రైవేట్ ఎరువుల విక్రయ కేంద్రాలను సందర్శించి, ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఎరువుల కోసం వచ్చిన రైతులను పలుకరించి, అవసరాలకు సరిపడా ఎరువులు అందిస్తున్నారా అని ఆరా తీశారు. క్రయవిక్రయాల వివిరాలు ఈ-పాస్ వివరాలతో సరిపోల్చి చూశారు. ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, ఎలాంటి కొరత లేదని అధికారులు తెలిపారు. ఎరువుల గోడౌన్ లు, విక్రయ కేంద్రాల వద్ద ఎరువుల స్టాక్ వివరాలతో కూడిన బోర్డును తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం పశు వైద్యశాలను సందర్శించిన కలెక్టర్, పశువులకు వ్యాధి నిరోధక టీకాలు, కృత్రిమ గర్భధారణ వంటి సేవలు అందిస్తున్నారా, సబ్సిడీపై పశుగ్రాసం విత్తనాల పంపిణీ చేస్తున్నారా అని ఆరా తీశారు. కలెక్టర్ వెంట తహసిల్దార్ వెంకట రమణ, ఏ.ఓ నవీన్, వెటర్నరీ డాక్టర్ బి.నరేందర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు హన్మంత్ రావు, ఫర్హతున్నీసా తదితరులు ఉన్నారు.

# బీసీ బిల్లు సాధనకై 72 గంటల దీక్షను విజయవంతం చేయాలి

## - యుటిఎఫ్ జాగృతి నేతలు




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** బీసీ బిల్లు సాధనకై జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నిర్వహించ తలపెట్టిన 72 గంటల దీక్షను విజయవంతం చేయాలని యు టి ఎఫ్ జాగృతి నిజామాబాద్ నేతలు పిలుపునిచ్చారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు.ముందుగా ఇట్టి దీక్షకు సంబందించిన పోస్టర్ లను ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ.ఈనెల 4, 5, 6, 7 తేదీ లలో హైదరాబాద్ లో ఇందిరా పార్కు వద్ద ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని దీక్ష తలపెట్టారని,ఇట్టి దీక్షను విజయవంతం చేయలని, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు ,జాగృతి అధ్యక్షులు సాల్వా చారి,అవంతి కుమార్, డాక్టర్.శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. బీసీల బోనమెత్తుకున్న బహుజన బతుకమ్మ కవితమ్మ అని, సామాజిక ఉద్యమాల్లో సామాజిక అంశాల పట్ల తెలంగాణ జాగృతి ఆవిర్భావం నాటి నుండే కవిత అగ్ర భాగాన నిలబడ్డారని,గతంలో అనేక అంశాలపై జాగృతి ఆధ్వర్యంలో పోరాడారని, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేస్తామన్న అంశంపై నోరు మెదపడం లేదని, తెలంగాణ జాగృతి యునైటెడ్ పూలే ఫ్రంట్ ఆధ్వర్యంలో కవిత అన్ని జిల్లాల్లో బీసీ కులాలతో రౌండ్ టేబుల్ సమావేశాలు, అనేక ధర్నాలు,బిసి మేధావులతో సమావేశాలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన బీసీ డెడికేషన్ కమిటీకి సమగ్ర నివేదికను సైతం అందజేయడం వల్లనే ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల అంశంపై చలనం వచ్చిందన్నారు. ఒకవైపు పార్లమెంటుకు బిల్లును పంపి మరొకవైపు ఆర్డినెన్సు ద్వారా రిజర్వేషన్లు అమలు చేస్తామనడలంలో ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని, రెండు జాతీయ పార్టీలు కలిసి బీసీల పట్ల ద్వంధ్వ వైఖరిని అవలంబిస్తున్నాయని అన్నారు. తక్షణమే బీసీలకు 42 శాతం రాజకీయ రంగాల్లో రిజర్వేషన్ అమలు చేయాలని డిమాండ్ తో కవిత ఆధ్వర్యంలో 72 గంటల నిరాహార దీక్షను చేయనున్నారని, ఈ దీక్షను విజయవంతం చేయడానికి నిజామాబాద్ జిల్లా నుండి పెద్ద ఎత్తున బిసి కులాలకు సంబంధించిన నాయకులు, పూలే ఫ్రెంట్ నాయకులు, తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మురళి, యునైటెడ్ పూలే ఫ్రంట్ నాయకులు దర్శనం దేవేందర్, తెలంగాణ శంకర్, తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి లక్ష్మి భరద్వాజ్, నాయకులు పంచ రెడ్డి మురళి, హరీష్ యాదవ్, ఆకాష్, శోభ, సరిత, రేఖ, రాణి,సంతోష్, బీసీ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు అజయ్, నాయకులు చంద్రకాంత్, మీసాల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

TEL:T/TG/2024/0814
మన వెలుగు
ప్రతి వార్త ప్రజల వైపు తెలుగు దినపత్రిక
MANA VELUGU TELUGU DAILY



# సీఎం రేవంత్ ఫొటోతో హాజరు నమోదు

**- పంచాయతీ కార్యదర్శిపై సస్పెన్షన్ వేటు**


**- ఉత్తర్వులు జారీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్**




**జగిత్యాల ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** జగిత్యాల జిల్లా బుగ్గరం మండలం చందయ్యాపల్లె లో పంచాయతీ కార్యదర్శి పై సస్పెన్షన్ వేటు ఉత్తర్వులు జారీ చేసిన జగిత్యాల జిల్లా కలెక్టర్ పంచాయతీ కార్యదర్శులు విధులకు హాజరుకాకుండా తమ అసిస్టెంట్లకు తమ పాస్పోర్టు ఫొటోలతో పాటు మొబైల్ ఫోన్లను ఇచ్చి కార్యాలయాలకు హాజరైనట్లుగా ఫోటోలను అప్లోడ్ చేస్తున్నారు. తాజాగా,పంచాయతీ కార్యదర్శి ఏకంగా సీఎం రేవంత్ రెడ్డి ఫోటోనే అప్లోడ్ చేసినట్లు గుర్తించడంతో చందయ్యాపల్లె గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజన్నను విధుల నుంచి సస్పెండ్ చేస్తున్నట్లుగా కలెక్టర్ సత్యప్రసాద్ ఉత్తర్వులు జారీ చేశారు.

# జిల్లా ఈఎస్ఐ ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఎక్కడ..?





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01:** నిజామాబాద్ నగరంలోని ఈఎస్ఐ ఆసుపత్రిలో సమయపాలన పాటించని అధికారులు,ఇష్ట రాజ్యాంగ విధుల నిర్వహణ.రోగులకు పట్టించుకోని అధికారులు.ఈఎస్ఐ ఆసుపత్రిలో హస్తవ్యస్త పాలన కొనసాగుతుంది ప్రభుత్వ ఉద్యోగులు కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ఈ ఆసుపత్రిలో అధికారులు సిబ్బంది సమయపాలన పాటించకపోవడం కనీస వసతులు లేకపోవడం విధుల నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా రోగులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు.ఈఎస్ఐ ఆసుపత్రిలో రోగుల ప్రధాన సమస్య సమయపాలన లేని అధికారులు ఉదయం 9 గంటలకు ప్రారంభం కావాల్సిన ఓపి సేవలు ఆలస్యంగా మొదలవుతున్నాయి వైద్యులు ఇతర సిబ్బంది 10:30 తర్వాత కూడా వీధులకు రావడం లేదని రోగులు ఆరోపిస్తున్నారు. దీనివలన ఉదయం నుండి క్యూలో నిరీక్షిస్తున్న రోగులు గంటల తరబడి వేచి ఉండాల్సి వస్తుంది ఆస్పత్రిలో పనిచేస్తున్న సిబ్బంది కూడా తమ ఇష్టం వచ్చినట్లుగా విధులను నిర్వహిస్తున్నారని రోగులకు సరైన సమాచారం ఇవ్వడం లేదని ఫిర్యాదులు వ్యక్తం అవుతున్నాయి...ఇక వసతుల విషయానికి వస్తే ఆస్పత్రిలో కనీస వసతులు కూడా సరిగా లేవు ఆసుపత్రికి వచ్చే రోగుల కోసం త్రాగునీరు మరుగుదొడ్లు కుర్చీలు వంటి ప్రాథమిక సదుపాయాలు సరిగా లేవని రోగులు చెబుతున్నారు.ఆసుపత్రి భవనం కూడా పాతబడిపోయింది సరైన నిర్వహణ లేక అపరిశుభ్రంగా ఉందని,ఈఎస్ఐ హాస్పిటల్ లో కొనసాగుతున్న నిర్లక్ష్యం పై ఉన్నత అధికారులు దృష్టి తరించలేకపోవడం ఆందోళన కల్పిచేస్తుంది రోగుల ఫిర్యాదులు అందుకున్నప్పటికీ తక్షణ చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని,ఆస్పత్రి ఉన్నది కారులను ఈ విషయంపై వివరణ కూడా సరైన సమాధానం ఇవ్వలేదు అని తెలుస్తుంది. కార్మికులు ఉద్యోగుల ఆరోగ్య భద్రతకు ఈ ఆసుపత్రి చాలా ముఖ్యమైనటువంటిది ఆసుపత్రిలో నిర్లక్ష్యం కొనసాగితే వారి ఆరోగ్యం పై తీవ్ర ప్రభావం పడుతుంది.ఈఎస్ఐ ఆసుపత్రిలో పరిస్థితులను మెరుగుపరచడానికి ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని రోగులు కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించేలా చూడాలని కనీస వసతులు కల్పించాలని ఆస్పత్రిని ఆదుకరించాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు.ఈఎస్ఐ హాస్పిటల్ లో పనిచేస్తున్న వర్కర్లకు 8 నెలల నుంచి జీతాలు రాకపోవడంతో ఆందోళనకూ దిగిన ఈఎస్ఐ హాస్పిటల్ ఇబ్బంది.

# లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతం

**- యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఎసీపీ రాజా వెంకట్ రెడ్డి**




**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక రాష్ట్ర కార్య నిర్వాహక అధ్యక్షులు రమావత్ లాల్ సింగ్ ఆధ్వర్యంలో పదవ తరగతి,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు 2024-25 అకాడమీ ఎక్సెన్స్ అవార్డులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ జిల్లా ఎసీపీ రాజా వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ఆవార్డుల ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ లక్ష్యంతో చదివితే విజయం మీ స్వంతం అవుతుందని, ఉద్యోగం రాకపోతే నిరాశ చెందకుండా స్వయం ఉపాధి కల్పించేలా కంపెనీలు పెట్టాలని సూచించారు. ఉన్నత చదువులు చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని, తమ ఉజ్వల భవిష్యత్తుకు నాంది పలకాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అతిథులు డిఐఈఓ రవి కుమార్, డి.ఇ.ఓ అశోక్, బిసిడబ్ల్యూ నర్సయ్య, జిజి కళాశాల ప్రిన్సిపాల్ రాం మోహన్ రెడ్డి, అడ్వకేట్ ఆశ నారయణ, మాట్లాడుతూ సాధారణ విద్యార్థులు రాష్ట్ర స్థాయి ఫలితాలు సాధించడాన్ని అభినందించారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేసిన తెలంగాణ విద్యార్థి ఉద్యమ వేదిక విద్యార్థి సంఘ సభ్యులను అభినందించారు. విద్యార్థులను ఉద్దేశించి టీవియువి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రమావత్ లాల్ సింగ్ మాట్లాడుతూ అధిక మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఈ అకాడమీ ఎక్సెన్స్ అవార్డు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించిన విద్యార్థులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టివియువి జిల్లా కన్వీనర్ అజయ్,సుభాష్, పవన్, సాయి సోను, సాయి తేజ, సతీష్ విద్యార్థులు పాల్గొన్నారు.

# డా.లోక్ షాహీర్ అన్నా బాహుసాటే 105వ జయంతి



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01:** అన్నా బాహుసాటే జయంతి సందర్భంగా నగరంలోని చంద్ర శేఖర్ కాలనీలోని బై పాస్ రోడ్డు చౌరస్తాలో శుక్రవారం మాదిగ జేఏసీ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నుడా చైర్మన్ కేశవేణు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వివక్షను ఎదుర్కొంటూ బడికెళ్లి చదువు నేర్చుకున్న మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులని అన్నారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంఘ శ్రేయస్సు కోసం క్రుషి చేశారని తెలిపారు. ఈ దేశంలో దళితులు బలహీన వర్గాలు, కార్మికుల కోసం పోరాటాలు చేస్తూ తన సాహిత్యంతో ప్రజలను నిరంతరం చైతన్యం చేశారని తెలిపారు. పాలకులకు కనువిప్పు కలిగేలా పోరాటాలు నడిపిన గొప్ప వ్యక్తి అన్నా బాహుసాటే అని తెలిపారు. ఆయన ఆశయాలు మహారాష్ట్రకే పరిమితం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో కూడా కొనసాగిస్తామని, అందులో నిజామాబాద్ జిల్లా ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షులు బరికుంట శ్రీనివాస్ మాదిగ, అన్నా బాహుసాటే సంఘం జిల్లా అధ్యక్షులు గంగాధర్ గాయక్వాడ్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు సంఘం సాయిలు, ఎన్ఎస్యూఐ నాయకులు బట్టు వేణు, అన్నా బాహుసాటే సంఘం జిల్లా నాయకులు సాయి కాంబ్లే, మేనత్కార్ శంకర్, కేశవ్ గైక్వాడ్, జట్టే గణేష్, గంగారాం, కేర్బజ్ జంగ్లే, పాండు రంగ్ పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాల సాధనకు అంకిత భావంతో కృషి చేయాలి

**- జిల్లా అధికారులతో సమీక్షలో కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి**





**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం అధికారులు అంకిత భావంతో కృషి చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో శుక్రవారం అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ లతో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సుదీర్ఘ సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల ప్రగతిపై ఒక్కో మండలం వారీగా చర్చిస్తూ, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలు, రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు, ఆయిల్ పాం సాగు, ఎరువుల పంపిణీ, వన మహోత్సవం, భూ భారతి దరఖాస్తుల పరిష్కారం, ఆహార భద్రత కార్డులు, గ్రామీణ అభివృద్ధి, నీటి పారుదల, తాగునీటి సరఫరా, ఖరీఫ్ సాగు, పంచాయతీరాజ్, మహిళా శిశు సంక్షేమం, విద్యుత్ సరఫరా, రోడ్లు-భవనాలు, విద్య, వైద్యం, భారీ వర్షాలు కురిసిన సమయాలలో చేపట్టాల్సిన చర్యలు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు తదితర అంశాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. వివిధ శాఖల ద్వారా అమలవుతున్న కార్యక్రమాలు సజావుగా జరిగేలా సంబంధిత శాఖల జిల్లా అధికారులతో పాటు మండల స్పెషల్ ఆఫీసర్లు పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూల్స్, హాస్టళ్ళు, అంగన్వాడి, ఆసుపత్రులు వంటి వాటికి సంబంధించిన అసంపూర్తి భవనాలను గుర్తించి, యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చిన్నచిన్న కారణాల వల్ల పనులు పెండింగ్ లో ఉండకూడదని, ఒక్కో శాఖ వారీగా మండల స్పెషల్ ఆఫీసర్ లు దృష్టిని కేంద్రీకరిస్తే, అనేక సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. ప్రభుత్వ బడులలో ఇంకనూ అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు వంటి మౌలిక సదుపాయాలను గుర్తిస్తూ, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా ప్రతిపాదనలు సమర్పించేలా చూడాలన్నారు. మండల వనరుల కేంద్రం భవనాల నిర్మాణాల కోసం ఇప్పటికే స్థల కేటాయింపులు పూర్తయిన చోట పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రాధాన్యత కలిగిన పనులను వేగవంతంగా జరిపించాలని, అదే సమయంలో నాణ్యతతో పనులు జరిగేలా పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలను క్షేత్రస్తాయిలో పరిశీలిస్తూ, నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. మంజూరీలు పొందిన లబ్దిదారులు అందరూ ఇంటి నిర్మాణం పనులను ప్రారంభించేలా ప్రోత్సహించాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా ఇంటి నిర్మాణానికి ఆసక్తి చూపకపోతే, అలాంటి వారి నుండి రాతపూర్వకంగా లేఖలు తీసుకోవాలని, వారి స్థానంలో అర్హులైన ఇతరులకు ఆ ఇళ్ళను కేటాయించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం పెద్ద ఎత్తున తోడ్పాటును అందిస్తున్న దృష్ట్యా లబ్దిదారులు అందరూ త్వరితగతిన నిర్మాణాలు చేపట్టి, సకాలంలో పూర్తి చేసేలా క్షేత్రస్థాయి సిబ్బందిచే నిరంతర పర్యవేక్షణ చేయించాలని అన్నారు. ఆయా నియోజకవర్గాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులైన వారికి కేటాయించాలని అన్నారు. పదిహేను రోజులలో రెండు పడక గదుల ఇళ్ళ కేటాయింపు ప్రక్రియ పూర్తి చేయాలని గడువు విధించారు. కాగా, అధిక లాభాలను అందించే ఆయిల్ పామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ హితవు పలికారు. నిర్దేశిత లక్ష్యానికి మించి జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు చేపట్టేందుకు రైతులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చేలా వారిని చైతన్యపర్చాలన్నారు. ఆయిల్ పామ్ సాగు ద్వారా చేకూరే ప్రయోజనాలను, ప్రభుత్వం కల్పిస్తున్న రాయితీలు, గిట్టుబాటు ధర తదితర విషయాలను వివరిస్తూ విస్తృత అవగాహన కల్పించాలని, నిర్ణీత లక్ష్యానికి మించి రైతులు ఈ పంట సాగు కోసం రిజిస్ట్రేషన్ చేసుకునేలా ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని అన్నారు. ఇదిలాఉండగా, జిల్లాలో వానాకాలం పంట సాగుకు సరిపడా ఎరువుల నిల్వలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. అయితే అన్ని ప్రాంతాలలో యూరియా, ఇతర ఎరువులు రైతులకు అందుబాటులో ఉండేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని సూచించారు. అన్ని విక్రయ కేంద్రాలు, గోడౌన్ ల వద్ద ఎరువుల నిల్వల వివరాలతో కూడిన స్టాక్ బోర్డులను తప్పనిసరిగా ప్రదర్శించాలని ఆదేశించారు. ఎక్కడ కూడా ఎరువులు పక్కదారి పట్టకుండా గట్టి నిఘా ఉంచాలని అన్నారు. ఎక్కడైనా ఎరువులను దారి మళ్లిస్తే రైతులు, ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాల్సిందిగా సూచించాలని అన్నారు.పట్టణాలు, గ్రామాలలో ప్రతి నివాస ప్రాంతానికి రక్షిత మంచినీరు సరఫరా జరిగేలా అనునిత్యం పర్యవేక్షణ జరపాలని సూచించారు. మంచినీరు కలుషితం కాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు సోకకుండా ముందు జాగ్రత్తలు చేపట్టాలని, పారిశుధ్య నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలన్నారు. నీటిపారుదల, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి తదితర శాఖల ఆధ్వర్యంలో అసంపూర్తిగా మిగిలి ఉన్న పనులను, సత్వరమే పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అయినందున, కొత్త కార్డుల కోసం, సభ్యుల పేర్ల నమోదు కోసం వచ్చే దరఖాస్తులను వెంటదివెంట పరిశీలన పూర్తి చేయాలని సూచించారు. వన మహోత్సవంలో భాగంగా ఆయా శాఖలకు కేటాయించిన మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి స్థాయిలో సాధించాలని అన్నారు. సమీక్షా సమావేశంలో ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ, నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఇంటర్ అడ్మిషన్ ల గడువు పెంపు



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 :** తెలంగాణ రాష్ట్ర ఇంటర్ బోర్డు అడ్మిషన్ ల గడువును ఈ నెల 20 వ తేదీ వరకు పొడిగించిందని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ తెలియజేశారు. పదవ తరగతిలో పాస్ అయిన ప్రతి విద్యార్థి,విద్యార్థిని జూనియర్ కళాశాలలో చేరే విధంగా రాష్ట్ర ఇంటర్ బోర్డు మరో అవకాశం కల్పించిందని ఆయన తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల ప్రిన్సిపాల్ లు ఇదివరకే అడ్మిషన్ ల ప్రక్రియ పై. పకడ్బందీగా పని చేస్తున్నారని, ఇంకా మిగిలిపోయిన పదవతరగతి పాసైన విద్యార్థులను కళాశాలలో చేర్పించేందుకు కృషి చేయాలని జిల్లా ఇంటర్ విద్యా అధికారి ఆదేశించారు.

# జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలిగా మంజుల యాదవ్



నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగస్టు 01 : నిజామాబాద్ జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలిగా మంజుల యాదవ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.జిల్లా యాదవ సంఘం సర్వసభ్య సమావేశం నగరంలోని ఇంద్రపురిలో గలజిల్లా యాదవ సంఘంలో 11 తర్పల ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు.ఈ సమావేశా నికి వివిధ సంఘాల అధ్యక్షులు. మండలాల కార్యవర్గ సభ్య లు అధిక సంఖ్యలో హాజరై నూతన కార్యవర్గం ను ఎన్నుకున్నా రు.జిల్లా యాదవ సంఘం అధ్యక్షురాలుగా దండమోని మంజుల యాదవ్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బండారి కిషోర్ యాదవ్. నాగుల రవి యాదవ్.నాగుల రవి యాదవ్. ఉప్పల దేవేందర్ యాదవ్, మేక చంద్రయ్య యాదవ్. రవీందర్ యాదవ్. అశోక్ యాదవ్, లక్ష్మీయాదవ్. రాధా జగన్ యాదవ్,గంగాధర్ శ్రీనివాస్ యాదవ్, మల్లయ్య యాదవ్, సంజు యాదవ్ వివిధ మండల అధ్యక్షులు పాల్గొని ఏకగ్రీవంగా ఎన్నికైన మంజుల యాదవ్ ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంజుల యాదవ్ మాట్లాడుతూ, జిల్లాలో యాదవుల అభ్యున్నతికి తనవంతు కృషి చేస్తానని ఆమె వెల్లడించారు. తనపై ఎంతో నమ్మకంతో అధ్యక్ష పదవిని ఇచ్చినందుకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. యాదవ కులస్తులు రాజకీయంగా, ఆర్థికంగా ఎదిగేందుకు పాటుపడతానన్నారు. అనంతరం ఏకగ్రీవంగా ఎన్నికైన మంజుల యాదవ్ కు సమావేశంలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ అభినందనలు తెలిపారు.

# ఎమ్మెల్సీ కవిత నిరాహార దీక్షకు ప్రభుత్వం కొర్రీలు

### - అనుమతి ఇచ్చేందుకు నిరాకరిస్తున్న తెలంగాణ పోలీసులు
### - ప్రభుత్వ వైఖరిపై ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం
### - హైకోర్టును ఆశ్రయించి దీక్షకు అనుమతి కోరనున్న తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) ఆగష్టు 01 :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని స్పష్టీకరణ.. ప్రభుత్వం అడ్డుకున్నా.. ఎన్ని ఆటంకాలు సృష్టించినా 72 గంటల నిరాహార దీక్ష చేస్తానని తేల్చిచెప్పిన ఎమ్మెల్సీ కవిత బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం ఈనెల 4వ తేదీన ఉదయం 10 గంటల నుంచి 7వ తేదీన ఉదయం 10 గంటల వరకు 72 గంటల పాటు నిరాహార దీక్ష చేస్తానని ప్రకటించిన ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత.దీక్షపై ప్రకటన చేసిన రోజే సెంట్రల్ జోన్ పోలీసులు అనుమతి కోరుతూ దరఖాస్తు అందజేసిన తెలంగాణ జాగృతి నాయకులు.అనుమతిపై నిర్ణయం ప్రకటిస్తామని శుక్రవారం సాయంత్రం వరకు సాగదీత దీక్షకు అనుమతి ఇవ్వడానికి ఏవేవో సాకులు చెప్తోన్న పోలీసులు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**గొల్లపెల్లి (మన వెలుగు) ఆగస్టు 01 :** జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామ చివారులో తునికి శ్రీను (26) మృతి గుర్తు తెలియని వాహనని ఢీ కొనడంతో అక్కడికి అక్కడే మృతి చెందినట్టు స్థానికులు వెల్లడించారు.మృతుడు జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం శ్రీరాములపల్లి గ్రామ నికి చెందిన వేక్తి గా నిర్ధారణ.మృత్తునికి ఇద్దరు కూతురులు ఉన్నరాన సమాచారం.మృతిడు శ్రీనివాస్ శ్రీరాములపల్లి గ్రమ చివారులో మొక్క జొన్న కంకులను అమ్ముకుంటు జీవనం కొనసాగుస్తుండేవాడని గ్రామస్తులు వెల్లడించారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీస్ లు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించారు.

# గంజాయి మత్తులో యువకుల హాల్ చల్

### - 100 కు ఫోన్ చేస్తే ఆలస్యంగా వచ్చిన పోలీసులు



**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) ఆగస్టు 01 :** గంజాయి మత్తులో యువకులు వీరంగం సృష్టించి అడ్డుకున్న మీడియా ప్రతినిధులపై దాడికి యత్నించిన సంఘటన మేడిపల్లి పీఎస్ పరిధిలో శుక్రవారం చోటు చేసుకుంది. శుక్రవారం సాయంత్రం సమయంలో మేడిపల్లి ప్రెస్ క్లబ్ సమీపంలో కొందరు యువకులు ప్రెస్ క్లబ్ సమీపంలో సిగరేట్ తాగుతుండగా ఇక్కడ తాగోద్దని ప్రెస్ క్లబ్ ప్రతినిధులు హెచ్చరించగా అప్పటికే గంజాయి తాగిఉన్న యువకులు మీరేం ఏం చేయలేరు మేం లోకల్ మీరే ఎక్కడి నుండో వచ్చారు. అంటూ దాడికి యత్నించగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు తిరగబడడంతో సదరు యువకులు ద్వీచక్ర వాహనాలు వదిలి వెల్లారు.యువకులు ఘర్షణకు దిగిన సమయంలో 100 కు ఫోన్ సమాచారం ఇస్తే అర్ధగంట అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకున్నారు. అట్టి యువకులు ఎవరో తెలుసుకొని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని మీడియా ప్రతినిధులు కోరారు.

# లోతట్టు ప్రాంతాలు,వాగులను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్



**నిజామాబాద్ ప్రతినిధి (మన వెలుగు) జూలై 29 :** సిరికొండ మండలంలో గల కొండూరు మరియు తుంపల్లి గ్రామాలలో వరద ప్రభావితానికి గురయ్యే బ్రిడ్జిలను స్వయంగా సందర్శించారు.ఈ సందర్భంగా ఈ దిగువ ప్రదేశాలను పర్యవేక్షించడం జరిగింది.కొండూరు గ్రామ సరిహద్దులో గల వాగు,తుంపల్లి నుండి పాకాల మార్గ మధ్యలో గల కప్పల వాగు,సిరికొండ నుండి న్యావనంది మార్గమధ్యలో గల వాగు దొ%శీ%డ్ల వాగు మొదలగునవి క్షుణ్ణంగా పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్బంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతున గ్రామ ప్రజలకు వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తూ, ప్రజల భద్రతకు సంబంధించి కీలక సూచనలు ఇచ్చారు.అంతేకాకుండా, గ్రామ భద్రత దృష్ట్యా సీసీ కెమెరాల అవసరం, ప్రాముఖ్యత గురించి వివరించి, ప్రతి గ్రామంలో వీటిని ఏర్పాటు చేసుకో వాలని గ్రామ ప్రజలను ప్రోత్సహించారు. ఈ సందర్భం గా ధర్పల్లి ఇన్స్పెక్టర్ బిక్షపతి సిరికొండ ఎస్సై రామకృష్ణ తదితరులు పాల్గొనడం జరిగింది.

# బ్లాక్‌బస్టర్ సీక్వెల్.. పక్కానే కానీ

బాలీవుడ్లో బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్లలో 'భజరంగి భాయిజాన్' ఒకటి. 'బాహుబలి' రిలీజైన కొన్ని వారాలకే విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ దగ్గర భారీ విజయాన్నందుకుంది. బాలీవుడ్లో రూ.500 కోట్లకు పైగా వసూళ్లు రాబట్టిన తొలి చిత్రంగా నిలిచింది. సల్మాన్ ఖాన్ కెరీర్లో కంటెంట్ పరంగా కూడా బెస్ట్ మూవీస్‌లో ఒకటిగా దీన్ని చెప్పొచ్చు. ఈ సినిమాకు సీక్వెల్ తీయడం గురించి ఎప్పట్నుంచో చర్చ జరుగుతోంది. ఈ మూవీకి కథ అందించిన విజయేంద్ర ప్రసాదే.. సీక్వెల్ కోసం ఒక లైన్ రెడీ చేశారు. దాన్ని గతంలో సల్మాన్ ఖాన్‌కు చెబితే.. ఆయన ఆసక్తి ప్రదర్శించారని కూడా అన్నారు. కానీ తర్వాత ఏమైందో తెలియదు.ఐతే ఇప్పుడు దర్శకుడు కబీర్ ఖాన్ 'భజరంగి భాయిజాన్' సీక్వెల్ గురించి మాట్లాడాడు. ఆ సినిమా కచ్చితంగా తీస్తామని ప్రకటించారు. కానీ అందుకోసం తొందరపడమని స్పష్టం చేశాడు. "అన్ని సినిమాల సీక్వెల్స్, ఫ్రాంచైజీలు మంచి స్పందన తెచ్చుకుంటున్నాయి. అలాంటి సమయంలో భజరంగి భాయిజాన్ సీక్వెల్ చేయడం మంచి ఆలోచనే అవుతుంది. గత రెండు దశాబ్దాల్లో అత్యంత ఆదరణ పొందిన చిత్రాల్లో ఒకటైన చిత్రం ఇది. కానీ ఆ సినిమా క్రేజ్‌ను క్యాష్ చేసుకోవడానికి, స్వప్రయోజనాల కోసం సీక్వెల్ తీయాలనుకుంటే కరెక్ట్ కాదు. మేం సీక్వెల్ చేస్తే.. అది ఫస్ట్ పార్ట్ కంటే గొప్పగా ఉండాలి. అలాంటి కథ ఎప్పుడు రెడీ అయితే అప్పుడు సినిమాను మొదలుపెడతాం. అది ఈ ఏడాది కావచ్చు. వచ్చే ఏడాది కావచ్చు. ఇంకా టైం పట్టొచ్చు. కానీ కథ గొప్పగా తయారైనపుడే సినిమా మొదలవుతుంది" అని కబీర్ ఖాన్ చెప్పారు. మరి అంత గొప్ప కథను మళ్లీ విజయేంద్ర ప్రసాదే ఇస్తారా.. లేక కబీర్ వేరే రచయితల సాయంతో స్క్రిప్ట్ రెడీ చేస్తారా అన్నది చూడాలి.

# జనహిత పాదయాత్రకు భారీగా తరలి వెళ్లిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుల




**కుత్బుల్లాపూర్ (మన వెలుగు) జులై 31 :** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ ఇంచార్జి శ్రీమతి మీనాక్షి నటరాజన్ టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నేత్రుత్వంలో రంగారెడ్డి జిల్లా, పరిగి నియోజకవర్గం నుండి వర్ధన్నపేట్ వరకు జనహిత పాదయాత్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి అధ్యక్షతన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి ఆధ్వర్యంలో బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి పాదయత్రకి సీనియర్ కాంగ్రెస్ నాయకులు , బ్లాక్ మైనారిటీ నాయకులు మరియు కాంగ్రెస్ అభిమానులు అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, యువజన నాయకులు , భారీఎత్తున తరలి వెళ్లారు.

# మోస్ట్ పాపులర్ వైశ్య మేల్ అవార్డును అందుకున్న డా. నరేష్ కుమార్ గజ్జల





**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జూలై 26 :** హైదరాబాద్ గచ్చిబౌలిలోని ప్రధాన్ కన్వెన్షన్ లో ఘనంగా నిర్వహించిన వైశ్య లైమ్‌లైట్ అవార్డ్స్ లో టీఎక్స్ హాస్పిటల్స్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డా. నరేష్ కుమార్ గజ్జల 2025 సంవత్సరానికి "మోస్ట్ పాపులర్ వైశ్య మేల్" అవార్డును అందుకున్నారు.వైశ్య సమాజంలో విశిష్ట ప్రతిష్ఠ కలిగిన ఈ అవార్డ్స్ కార్యక్రమాన్ని ఎమ్మాడి ఆవిష్కరించారు. నిష్పక్షపాతమైన,నాణ్యత ఆధారిత ఓటింగ్ విధానం ద్వారా విజేతలను ఎంపిక చేశారు. ఇది ప్రజాభిప్రాయానికి నిఖార్సైన అద్దంపట్టే విధంగా సాగింది. డా. నరేష్ న్యూరోసర్జరీ రంగంలో చేసిన విశేష సేవలు, రోగుల పట్ల ఆయన చూపిన మానవత్వం, కమ్యూనిటీ ఆరోగ్యాన్ని మెరుగు పరిచేందుకు ఆయన కృషి ఈ అవార్డు అందుకోడానికి ప్రధాన కారణాలయ్యాయి. ఈ గౌరవాన్ని టీఎక్స్ హాస్పిటల్స్ గర్వంగా పంచుకుంటోంది, ఎందుకంటే డా. నరేష్ మా సంస్థకు చెందిన వారు. తన వైశ్య సమాజంలో ఉత్తమ వైద్యుడిగా గుర్తింపు పొందడం మాకెంతో గర్వకారణం. ఇది ఆయన చికిత్సా నైపుణ్యం, మానవీయ సేవాభావం, కమ్యూనిటీకి ఇచ్చిన విలువైన కృషికి నిదర్శనంగా నిలిచింది.ఈ అవార్డ్స్ కు సుమధుర ఫౌండేషన్ ప్రధాన స్పాన్సర్‌గా వ్యవహరించింది. అదేవిధంగా మణేపల్లి జ్యువెల్లర్స్, వాసవి కన్స్ట్రక్షన్స్, ఓఎన్ఎస్ వ్యవస్థాపకులు వంటి ప్రముఖ వ్యాపారవేత్తల మద్దతుతో ఈ కార్యక్రమం మరింత ఘనతను సంతరించుకుంది. ఈ కార్యక్రమం వైశ్య సమాజపు ప్రతిభ, విశ్వాసం, పరంపరల విలువలకు అద్దం పట్టేలా అత్యంత అర్థవంతంగా కొనసాగింది.

# క్రిక్ భాక్స్ క్రికెట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న జక్క వెంకట్ రెడ్డి



**హైదరాబాద్ సిటీ బ్యూరో (మన వెలుగు) జులై 26 :** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పి అండ్ టి కాలనీలో హెచ్ డి ఎఫ్ సి బ్యాంక్ వెనకాల క్రిక్ బాక్స్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతలో క్రీడా స్ఫూర్తిని నూరి పోసేందుకు ఆటలు మానసిక ఉల్లాసానికి ఉపయోగపడతాయని "క్రీడలు వ్యక్తిత్వాన్ని నిర్మించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ముఖ్యంగా టెక్నాలజీ ఆధారిత జీవనశైలిలో యువత క్రీడల పట్ల ఆసక్తి కనబరచడం అభినందనీయం. భాక్స్ క్రికెట్ వంటి పోటీలతో వారి దేహపుష్టికి తోడు, మానసిక ఉల్లాసం కూడా కలుగుతుంది, అని అన్నారు. క్రిక్ బాక్స్ ఏర్పాటు చేసిన నరేందర్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ మాజీ డిప్యూటీ మేయర్ కొత్త కిషోర్ గౌడ్, మేడ్చల్ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కొత్త సుశాంత్ గౌడ్, పీర్జాదిగూడ బిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు పైళ్ల ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రత్నం హిట్టు కొట్టడం అత్యవసరం



హరిహర వీరమల్లు హిట్టవ్వాలనేది కంటెంట్ మీద ఆధారపడినప్పటికీ దీని గెలుపు పవన్ కళ్యాణ్ కంటే ఎక్కువ నిర్మాత ఏఎం రత్నంకు చాలా అవసరం. ఫ్యాన్స్ కోరుకుంటున్నది కూడా అదే. అయిదేళ్ల నిర్మాణం. లెక్కలేనన్ని వాయిదాలు. వందల కోట్ల ఖర్చు. ఎదురు చూడటంలోనే సంవత్సరాలు గడిచిపోయాయి. అడిగితే పవన్ ఒక కమర్షియల్ మూవీ అయినా సరేననే వారు. కానీ రత్నం లక్ష్యం అది కాదు. ఎప్పటికి మర్చిపోలేని ఒక విజువల్ గ్రాండియర్ ఇవ్వాలి. ఇప్పటిదాకా పవన్ కళ్యాణ్ చేయని జానర్ ని టచ్ చేయాలి. బాహుబలి లాంటి ల్యాండ్ మార్క్ మూవీ తన బ్యానర్ లో ఎప్పటికీ ఉండిపోవాలి. కరోనా బ్రేకులు, మధ్యలో సెట్లకు జరిగిన ప్రమాదాలు, దర్శకత్వం నుంచి క్రిష్ తప్పుకోవడం లాంటి ఎన్నో అవాంతరాలు వీరమల్లుని చాలా ఇబ్బంది పెట్టాయి. ఇంకో ప్రొడ్యూసర్ అయితే మధ్యలోనే చేతులు ఎత్తేసేవారేమో కానీ రత్నం మాత్రం తప్పుకోలేదు. అన్ని సిద్ధమనుకుని రిలీజ్ డేట్ ప్రకటించాక కూడా వాయిదా వేయాల్సి రావడం, వివిఎఫెక్స్ కంపెనీల చుట్టూ తిరగడం ఇలా మాములు నరకం చూడలేదు. ఆఖరికి నెల రోజుల క్రితం జూలై 24 డేట్ అనౌన్స్ చేశాక సైతం ఫ్యాన్స్ అనుమానంగా చూశారంటే ఈ ప్రాజెక్టు ఎన్ని ఆటుపోట్లు, అవమానాలకు గురయ్యిందో అర్థం చేసుకోవచ్చు. వాటికి సమాధానం చెప్పాలి. ఇంత జరిగినా రత్నం కాన్ఫిడెంట్ గా ఉన్నారు. తెలుగు రాష్ట్రాల హక్కులను గంపగుత్తగా అమ్మకుండా అడ్వాన్స్ పద్ధతి మీద స్వంతంగా రిలీజ్ చేసేందుకు నిర్ణయించుకున్నారట. కొన్ని ఏరియాలు మినహాయించి దాదాపు ఇదే చేస్తారని సమాచారం. ఇన్ని వాయిదాలు, రిస్కులు భరించి హరిహర వీరమల్లు ఎట్టకేలకు థియేటర్లలో అడుగు పెట్టనుంది.

# వినడమే జీవన సాఫల్యం



ప్రపంచ శ్రవణ దినోత్సవం అనే విశిష్ట దినోత్సవం ప్రతి సంవత్సరం జూలై 18వ తేదీన ప్రపంచ వ్యాప్తంగా జరుపుకుంటారు. మన చుట్టూ ఉన్న శబ్దాల ప్రపంచాన్ని, శ్రవణ అనుభూతిని, మరియు శబ్దాల ద్వారా మన సంస్కృతుల, పరిసరాల పట్ల మన బంధాన్ని గుర్తు చేసుకోవడానికి ఈ దినోత్సవం ఒక విలక్షణమైన వేదిక. శబ్దానికి సంబంధించిన చైతన్యాన్ని పెంపొందించడం, శ్రవణ సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శబ్ద కాలుష్యాన్ని అరికట్టే శబ్దాలను స్వాగతించడం, వాటిని శ్రద్ధగా విన గలాగడం, వాటి వెనుకనున్న ప్రకృతి, భావం, జీవితాన్ని అర్థం చేసుకోవాలి అనే సంకల్పంతో జరుపుకునే ఈ దినోత్సవం వినికిడి అనే ప్రక్రియను వ్యక్తిత్వ వికాసానికి, పర్యావరణ పరిరక్షణకు, మానవ సంబంధాల మెరుగుదలకూ మార్గంగా చూపుతుంది. ఈ దినోత్సవాన్ని కెనడాకు చెందిన ప్రసిద్ధ స్వరకర్త, శబ్ద పర్యావరణ శాస్త్రవేత్త, రచయిత అయిన ఆర్. ముర్రే షేఫర్ జన్మదినాన్ని పురస్కరించుకొని జరుపుతారు. శబ్ద భౌగోళిక శాస్త్రానికి పితామహుడిగా గుర్తింపు పొందిన షేఫర్ స్థాపించిన వరల్డ్ సౌండ్‌స్కేప్ ప్రాజెక్ట్ ద్వారా శబ్దాన్ని శాస్త్రీయంగా అధ్యయనం చేయాలనే ఆలోచనకు బలమైన పునాదులు ఏర్పడ్డాయి. ఈ దినోత్సవం ముఖ్య ఉద్దేశం వినే సామర్థ్యానికి ప్రాధాన్యత నివ్వడం, శ్రవణ నైపుణ్యాలను ప్రజల్లో అభివృద్ధి చేయడం, శబ్ద పర్యావరణంపై అవగాహన పెంపొందించడం. వినడం అనేది కేవలం చెవుల ద్వారా శబ్దాలను గ్రహించడమే కాదు, అది మనసుతో కూడిన అవగాహన ప్రక్రియ. శ్రద్ధగా వినడం ద్వారా ఇతరుల భావోద్వేగాలను అర్థం చేసుకోవచ్చు, గౌరవించవచ్చు. సంభాషణల్లో స్పష్టత, సంబంధాల్లో గాఢత, సమస్యల పరిష్కారంలో లోతైన అర్థం వినికిడి ద్వారానే సాధ్యమవుతుంది. వినడం ఒక జీవిత నైపుణ్యం, అది అభ్యాసంతో బలపడే సామర్థ్యం. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా దాదాపు పదిహేను కోట్ల మందికి పైగా వ్యక్తులు శ్రవణ సమస్యలతో బాధపడుతున్నారు. ఈ సమస్యలు శబ్ద కాలుష్యం వల్ల మరింత తీవ్రంగా మారుతున్నాయి. పరిశ్రమల శబ్దం, వాహనాల మోత, నగరాల్లో పెరిగిన శబ్ద స్థాయిలు, నిరంతరంగా వినిపించే హారన్లు వంటివి మానవ శ్రవణ సామర్థ్యాన్ని దెబ్బతీస్తున్నాయి. శబ్ద కాలుష్యం వల్ల నిద్రలేమి, మానసిక ఆందోళన, రక్తపోటు, హృదయ సంబంధిత వ్యాధులు వచ్చే అవకాశాలు పెరుగుతున్నాయని అధ్యయనాలు స్పష్టంగా సూచిస్తున్నాయి. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన విధంగా రాత్రిపూట శబ్ద స్థాయి 40 డెసిబెల్స్ లోపు ఉండాలి. కానీ భారతదేశం లోని మెట్రో నగరాల్లో ఇది 65 నుండి 85 డెసిబెల్స్ వరకు నమోదవుతోంది. ఈ విషయం శ్రవణ పరిరక్షణకు ఎంత అప్రమత్తత అవసరమో తెలియజేస్తుంది. ఈ నేపథ్యంలో ప్రపంచ శ్రవణ దినోత్సవం యొక్క ప్రాముఖ్యత మరింత పెరిగింది. ఈ దినోత్సవం సందర్భంగా అనేక దేశాలలో శ్రవణ కళలను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించ బడుతున్నాయి. సౌండ్‌వాక్‌లు ద్వారా ప్రజలను తమ పరిసరాల శబ్దాల పట్ల శ్రద్ధగల వారుగా తయారు చేస్తారు. శ్రవణ కళా ప్రదర్శనలు, శాస్త్రీయ సెమినార్లు, వర్క్ షాపులు, సంగీత కచేరీలు వంటి కార్యాచరణలు వినే సంస్కృతిని అభివృద్ధి చేయడంలో తోడ్పడతాయి. ప్రతి సంవత్సరం ఈ దినోత్సవానికి ఒక ప్రత్యేకమైన థీమ్‌ను నిర్ణయిస్తారు. 2023లో "భవిష్య శ్రవణం" అనే అంశంతో, 2024లో "దూరపు వినికిడి" అనే అంశంతో నిర్వహించారు. ఈ థీముల ప్రకారం కళాకారులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు కొత్త ఆవిష్కరణలతో ముందుకొస్తారు. శ్రవణాన్ని ఒక కళగా, విజ్ఞానంగా, జీవన విలువగా చూడటానికి ఇది ఒక గొప్ప వేదికగా నిలుస్తోంది. భారతదేశంలో కూడా శబ్ద కాలుష్య నియంత్రణకు చర్యలు చేపడుతున్నా, అవి పరిమిత స్థాయిలోనే ఉన్నాయి. కొన్ని నగరాల్లో నాయిస్ మ్యాపింగ్ ద్వారా శబ్ద స్థాయిని కొలుస్తున్నారు. మౌన ప్రదర్శనలు, శబ్ద వినికిడి ప్రయోగాలు, కళా కార్యక్రమాలు పలు విద్యా, పర్యావరణ సంస్థలు నిర్వహిస్తున్నాయి. అయినా, వినే సామర్థ్యాన్ని విలువైన శక్తిగా గుర్తించి శ్రద్ధా శ్రవణాన్ని జీవితంలో భాగం చేసుకోవాలనే చైతన్యం ఇంకా విస్తృత స్థాయిలో ఏర్పడాల్సి ఉంది. శ్రవణం ప్రకృతితో మన బంధాన్ని మరింత బలపరుస్తుంది. కోయిల కూత, వర్షపు చినుకుల రమణీయత, అడవి జంతువుల అరుపులు, సముద్ర తరంగాల గర్జనలు – ఇవన్నీ మన శ్రవణ అనుభవాన్ని భౌతికానికి అందని పరవశ స్థాయికి తీసుకెళ్తాయి. ప్రకృతి ధ్వనులను మనసు పోగా వినగల సామర్థ్యం మనల్ని మానవతా వాదులుగా మలచ గలదు. శ్రవణం ఒక ధ్యాన ప్రక్రియ. అది మౌనాన్ని అర్థం చేసుకునే మార్గం. ఈ శ్రవణం ద్వారా మనం ప్రపంచాన్ని మరింత లోతుగా, ప్రశాంతంగా, స్పృహతో చూడ గలుగుతాం. ప్రపంచ శ్రవణ దినోత్సవం వినే సామర్థ్యానికి అంకితమైన ఒక సాంస్కృతిక ఉద్యమంగా నిలుస్తోంది. ఇది కేవలం ఒక రోజు జరుపుకునే కార్యక్రమం మాత్రమే కాదు, శ్రవణాన్ని ఒక జీవన విలువగా అభివృద్ధి చేసుకునే అవకాశం. ఈ దినాన్ని పురస్కరించుకొని మనమందరం ఒక్కసారి చుట్టూ ఉన్న ప్రకృతిని గమనించుదాం, మౌనాన్ని అలవర్చుకుందాం, శ్రద్ధగా వినే మనస్తత్వాన్ని మన జీవితాలలో నాటుదాం. వినడం ద్వారా అర్థం, అనుభూతి, అవగాహన పెరుగుతుంది. శ్రవణం ద్వారా మనిషి మౌనాన్ని అర్థం చేసుకుంటాడు. ఆ మౌనం లోనే ఉన్నది ప్రకృతి, శాంతి, జ్ఞానం. అందుకే వినే సామర్థ్యం మనకు అనుగ్రహం మాత్రమే కాదు, బాధ్యత కూడా. శ్రవణం మనిషి సంస్కృతికి మూలపునాది. దానిని గౌరవించాల్సిన సమయం ఇది.

# డిఫరెంట్ కాన్సెప్ట్‌తో..



వైరల్ షార్ట్ ఫిల్మ్‌గా పేరొందిన 'ఆ గ్యాంగ్ రేపు', దానికి స్వీకెల్‌గా రూపొందిన 'ఆ గ్యాంగ్ రేపు-2' షార్ట్ ఫిల్మ్‌ను తెరకెక్కించిన టీమ్ నుండి రాబోతున్న మరో క్రైమ్ థ్రిల్లర్ 'ఆ గ్యాంగ్ రేపు-3'. త్వరలోనే ప్రముఖ ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఈ సందర్భంగా దర్శకుడు యోగేష్ కుమార్ మాట్లాడుతూ,'2015లో అనుకోకుండా నేను చేసిన చిన్న ప్రయత్నం వైరలై, మంచి గుర్తింపు తెచ్చింది. 'గ్యాంగ్ రేపు 2ః కూడా హిట్ అయ్యింది. నా స్నేహితుడు ఈ సినిమాను ప్రొడ్యూస్ చేశారు. డిఫరెంట్ కాన్సెప్ట్‌తో చేసిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్ అవుతుంది. అందర్నీ అలరించే సన్నివేశాలు ఈ చిత్రంలో చాలా ఉంటాయి' అని అన్నారు. నిర్మాత మాట్లాడుతూ 'ట్రైలర్‌లోనే దర్శకుడి విజన్ అర్థమైపోతుంది. మంచి టీమ్‌తో చేసిన సినిమా ఇది. అందరూ హార్డ్ వర్క్‌తో చేసిన ఈ సినిమా తప్పకుండా విజయవంతం అవుతుంది' అని నిర్మాత నోక్షియస్ నాగ్స్ అన్నారు. నరేన్ అన్నసాగరం, ప్రీతి సుందర్, సందీప్ సాండిలియా, దయానంద్ రెడ్డి, మహిపాల్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి బ్యానర్: సహచర ప్రొడక్షన్స్, నిర్మాత: నోక్షియస్ నాగ్స్, దర్శకుడు: యోగేష్ కుమార్, డీఓపీ: నాని ఐనవల్లి, సంగీతం: కబీర్ రఫీ, ఎడిటర్: అనిల్ కుమార్ జల్లు.

# సామాజిక మార్పుకు సాధనం సాహిత్యం

రెంటాల గోపాలకృష్ణ, (5 సెప్టెంబర్ 1920 –18 జూలై 1995) తెలుగు సాహిత్య భూమికపై తనదైన ముద్ర వేసిన బహుముఖ ప్రజ్ఞాశాలి. రచయిత, పాత్రికేయుడు, సంపాదకుడు, విమర్శకుడు, అనువాదకుడు, నాటకకర్తగా ఆయన సాహిత్య సేవ విస్తృత పరిధిని కలిగి ఉంది. భావ ప్రకటనను సామాజిక బాధ్యతగా స్వీకరించి, సాహిత్యాన్ని సామాజిక మార్పుకు సాధనంగా మలచిన రచయితగా ఆయన పేరు చిరస్థాయిగా నిలిచిపోయింది. గుంటూరు జిల్లా రెంటాల గ్రామంలో 1920లో జన్మించిన గోపాలకృష్ణ, బాల్యంలోనే పఠనంపై ఆసక్తి కలిగి చరిత్ర, ఆర్థికశాస్త్రాలలో విద్యాభ్యాసం చేశారు. విద్యాభ్యాసం తరువాత పాత్రికేయ వృత్తిలోకి అడుగుపెట్టి, 'ఆంధ్రప్రభ' పత్రికలో ఉపసంపాదకుడిగా తన జర్నలిజం జీవితాన్ని ప్రారంభించారు. ఆపై 'ఈనాడు' పత్రికలో కీలక పదవులు నిర్వహించారు. వార్తలను సామాజిక రాజకీయ విశ్లేషణతో సమన్వయం చేస్తూ, నూతన దృక్పథాన్ని పాఠకుల ముందు ఉంచారు. ఆయన రాసిన సంపాదకీయాలు పాఠకుల ఆలోచనా సరళిని ప్రభావితం చేశాయి. పత్రికా రచనను ప్రాణంలా భావించిన గోపాలకృష్ణ, మాతృభూమి, అభ్యుదయ, విజయప్రభ, ఆనందవాణి, ఆంధ్రజ్యోతి వారపత్రిక, స్వాతి మాసపత్రిక, బాలజ్యోతి పిల్లల పత్రిక వంటి అనేక ప్రముఖ ముద్రిత మాధ్యమాల్లో రచనలు కొనసాగించారు. వార్తల వెనుకనున్న సంక్లిష్టతను విశ్లేషించి ప్రజలకు చేరువ చేసే శైలితో ఆయన పాత్రికేయత విలక్షణంగా నిలిచింది. ఆయన కలం మానవీయ విలువలకు ప్రతిబింబంగా మారింది. సాహిత్య రంగంలో కూడా గోపాలకృష్ణ అభినవ దిశల్లో ప్రయాణించారు. ఇది నా కథ కాదు, కాలం కాకిలా ఎగిరింది, మనిషి స్వప్నం వంటి నవలల్లో వ్యక్తిగత స్వేచ్ఛ, సామాజిక నిరంకుశత, కుల వ్యవస్థలపై పోరాటం వంటి అంశాలను శక్తివంతంగా చిత్రించారు. ఆయన కథలు చిన్నవైనా భావ వ్యాప్తి లోతుగా, మానవ స్వభావం లోని అంతర్లీన సంఘర్షణలను ప్రతిఫలించే విధంగా ఉండేవి. ఆయన రచనల్లో సామాజిక స్పృహ స్పష్టంగా ప్రతిఫలించేది. అనువాద రంగంలో గోపాలకృష్ణ చేసిన కృషి విశేషంగా నిలిచింది. ముఖ్యంగా మార్క్సిస్ట్ సిద్ధాంతాలకు సంబంధించిన పలు ఆంగ్ల గ్రంథాలను తెలుగులోకి అనువదించి, అభ్యుదయ భావజాలాన్ని తెలుగు పాఠకులకు పరిచయం చేశారు. అనువాదాన్ని ఆయన భాషాంతరం కాదని భావాంతరంగా చూసారు. భావ గంభీరతను, భాషా సామర్థ్యాన్ని సమన్వయించుతూ చేసిన ఆయన అనువాదాలు తెలుగులో విశిష్టమైన స్థానం సంపాదించాయి. విమర్శా రచనలలో గోపాలకృష్ణ నిర్మాణాత్మక దృష్టితో, నిశితంగా, వాస్తవతను విశ్లేషించగల శైలితో నిలిచారు. వ్యక్తిగత అభిప్రాయాల కన్నా సామాజిక అవసరాలను ప్రతిబింబించగల రచనలవైపు దృష్టిపెట్టి, సమకాలీన సాహిత్యంపై గంభీరంగా స్పందించారు. ఆయన విమర్శలు సాహిత్యాన్ని తన సామాజిక బాధ్యత గుర్తు చేసుకునేలా చేసేవి. సంపాదకునిగా గోపాలకృష్ణ పాత్ర అసాధారణంగా నిలిచింది. అభ్యుదయ రచయితలకు ప్రోత్సాహం ఇచ్చి, వారి రచనలకు పత్రికల్లో చోటు కల్పించారు. నూతన రచయితలను తీర్చిదిద్దడంలో ఆయన నైపుణ్యం ప్రత్యేకమైనది. సంపాదకత్వాన్ని కేవలం పేజీల ఆవరణగా కాక, ప్రజా చైతన్య వేదికగా మలచిన వ్యక్తిగా ఆయన సాహిత్య చరిత్రలో గుర్తింపు పొందారు. సమకాలీన సమస్యలపై మౌలిక విమర్శను మేల్కొల్పే వ్యాసాల ద్వారా పాఠకులలో కొత్త దృక్పథాన్ని పెంపొందించారు. రచయితగా గోపాలకృష్ణను ప్రత్యేకంగా నిలిపే అంశాల్లో ముఖ్యమైనవి – పదజాలంలో స్పష్టత, భావ ప్రకటనలో లోతు, విమర్శలో నిజాయితీ, సంపాదకత్వంలో తాత్త్విక నిబద్ధత. రచనను వృత్తిగా కాక, బాధ్యతగా పరిగణించి, జీవితాన్ని సాహిత్యానికి అంకితం చేసిన అరుదైన ఉదాహరణగా ఆయన నిలిచారు. రెంటాల గోపాలకృష్ణ రచనలు నేటికీ సమకాలీనతను కలిగి ఉన్నాయి. సామాజిక సమస్యలను కేంద్రంగా ఉంచుకుని, మార్పుకు మార్గనిర్దేశం చేసే శక్తిని వాటిలో నిక్షిప్తం చేశారు. ఆయన జీవితమే ఒక ఉద్యమం, రచనలే ఒక సందేశం. భావసాంద్రతతో కూడిన ఆయన రచనలు పాఠకులను కలచి వేస్తాయేమో కానీ, తేలికగా వదిలిపెట్టవు. ఆయన కలం ప్రశ్నించేది – సమాజాన్ని, చట్టాలను, మనవాణ్ని. ఆయన రచనలను చదవడం ద్వారా మనం మనల్ని మళ్ళీ ఆలోచించుకోవాల్సిన అవసరం ఏర్పడుతుంది. రెంటాల గోపాలకృష్ణ ఒక రచయిత మాత్రమే కాదు – ఒక అభ్యుదయ దృక్కోణం. సాహిత్యాన్ని మార్పు కోసం, మానవీయత కోసం, సమాజపు అణగారిన గొంతుకలకు మద్దతుగా వినిపించిన ఆత్మగాథగా ఆయన రచనలు నిలిచి పోయాయి. తెలుగు సాహిత్యంలో ఆయన ఒక శాశ్వత శిఖరం. ఆయన రచనలను మనం గౌరవించాలి కాదు – అనుసరించాలి. ఎందుకంటే ఆయన కలం భావాలకు మార్గాన్ని చూపినది, సమాజానికి దిక్సూచి అయినది.

# విలక్షణ నటుడు ఎస్వీ రంగారావు

తెలుగు సినీ చరిత్రలో ఒక ప్రత్యేక విలక్షణ నటులు ఎస్వీ రంగారావు. రంగారావు తన నటనలో ఆంగిక, వాచిక, ఆహార్య, సాత్వికా భినయాలు కలబోసిన నటుడు. సహజ నటుడిగా పేరు గాంచారు. పౌరాణిక, సాంఘిక, చారిత్రిక, ఐతిహాసిక పాత్రలు ఏవైనా వాటిల్లో పరకాయ ప్రవేశం చేసి, అందరి మన్ననలు పొందిన మహానటులు యస్వీఆర్. నవరసాలను అలవోకగా అవలీలగా పాత్రల ద్వారా ఒలికించిగల అతికొద్ది మంది నటుల్లో ఎస్వీఆర్ ది అగ్రస్థానం. ఎస్వీ రంగారావు కృష్ణా జిల్లా లోని నూజివీడులో, 1918 జూలై 3 వ తేదీన జన్మించారు. మద్రాసు హిందూ హైస్కూలులో తన పదిహేనవ ఏట మొదటి సారిగా నాటకంలో నటించారు. తన నటనకు అందరి నుంచి ప్రశంసలు రావడంతో ఆయనలో నటుడు కావాలన్న కోరికకు బీజం పడింది. తర్వాత పాఠశాలలో ఏ నాటకం వేసినా ఏదో ఒక పాత్రలో నటించేవారు. వక్తృత్వ పోటీల్లో పాల్గొనేవారు. క్రికెట్, వాలీబాల్, టెన్నిస్ క్రీడల్లోనూ ప్రవేశం ఉండేది. 1936 లో జరిగిన ఆంధ్ర నాటక కళాపరిషత్తు ఉత్సవాలలో రంగారావు బళ్ళారి రాఘవ, గోవిందరాజు సుబ్బారావు లాంటి ప్రఖ్యాత నటులను చూసి తాను కూడా ఎలాగైనా నటుడు అవ్వాలనుకున్నారు. మద్రాసులో ఎక్కడ తెలుగు నాటకాలు జరుగుతున్నా హాజరయ్యేవారు. అన్ని భాషల సినిమాలు శ్రద్ధగా చూసేవారు. వాటిని విశ్లేషించేవారు. ఇంటర్ పరీక్షకు 45 మంది హాజరయితే అందులో రంగారావు ఒక్కడే ఉత్తీర్ణుడు కావడం విశేషం. రంగారావు కు మాత్రం నటుడు కావాలనే కోరిక బలంగా ఉండేది. బాగా చదువుకుంటూనే నటనను కూడా వదిలి పెట్టలేదు. కాకినాడ లోని యంగ్ మెన్స్ హ్యాపీ క్లబ్ లో చేరి ఎన్నో నాటకాల్లో పాల్గొన్నారు. ఆయనకు ఇక్కడ అంజలీదేవి, ఆదినారాయణ రావు, బి.ఎ.సుబ్బారావు, రేలంగి వంటి వారితో పరిచయం ఏర్పడింది. నాటకాల్లో రంగారావు అనేక వైవిధ్యమైన పాత్రలు పోషించారు. పీష్వా నారాయణరావు వధ నాటకంలో రంగారావు ఇరవై రెండేళ్ళ వయసులో అరవై ఏళ్ళ వృద్ధుని పాత్ర ధరించి మెప్పించారు. ఖిల్జీ రాజ్యపతననం నాటకంలో మాలిక్ కఫూర్ పాత్రలో, స్ట్రీట్ సింగర్ నాటకంలో విలన్ పాత్ర మొదలైన పాత్రలు పోషించారు. రంగారావు కు ఇంగ్లీషు మీద కూడా పట్టు ఉండటంతో షేక్స్‌పియర్ నాటకాల్లోని సీజర్, ఆంటోనీ, షైలాక్ లాంటి పాత్రలు పోషించేవారు. నాటకాలు వేస్తూనే బి. ఎస్. సి పూర్తి చేశారు. మొదట బందరు లో తర్వాత విజయ నగరంలో ఫైర్ ఆఫీసరు గా పనిచేశారు. ఈ ఉద్యోగంలో రంగారావుకు పెద్దగా పని ఉండేది కాదు. కానీ ఉద్యోగ స్వభావ రీత్యా ఖాళీ సమయాల్లో నటించడానికి వీలులేదు. తాను కళకు దూరం అవుతున్నేనేమో నని భావించిన రంగారావు ఆ ఉద్యోగం నుంచి బయటకు వచ్చేశారు. ఆయన నటించిన మొట్టమొదటి చిత్రం 1946లో వచ్చిన వరూధిని అనే చిత్రం. తొలి సినిమాలో పాత్ర పోషించినందుకు గాను రూ.750 పారితోషికంగా అందుకున్నారు. ఎల్. వి. ప్రసాద్ దర్శకత్వంలో వచ్చిన మనదేశం, పి. పుల్లయ్య దర్శకత్వంలో వచ్చిన తిరుగుబాటు చిత్రంలో కూడా అంతగా ప్రాధాన్యం లేని పాత్రలే వచ్చాయి. అయినా రంగారావు నిరుత్సాహ పడకుండా మంచి అవకాశం కోసం ఎదురుచూడ సాగారు. నాగిరెడ్డి, చక్రపాణి కలిసి విజయా ప్రొడక్షన్స్ అనే నిర్మాణ సంస్థను స్థాపించారు. ఈ సంస్థ తొలిసారిగా నిర్మించిన షావుకారు సినిమాలో సున్నపు రంగడు అనే కీలకమైన పాత్రను రంగారావు కిచ్చారు. ఈ సంస్థలో ప్రవేశించడం రంగారావు కెరీర్ కు గట్టి పునాది పడింది. తర్వాత అదే సంస్థ నిర్మించిన పాతాళ భైరవి (1951) సినిమాలో అతి ముఖ్యమైన మాంత్రికుడి పాత్రను రంగారావు కిచ్చారు. పరభాషా సినిమాలు కూడా ఎన్నో పేరు ప్రఖ్యాతులు సంపాదించి పెట్టాయి. హిందీ భాషలో ప్రవేశమున్న రంగారావు తన పాత్రకు తానే డబ్బింగ్ చెప్పుకున్నారు. భానుమతి దర్శక నిర్మాత వచ్చిన నాది ఆడజన్మే ఆధారంగా హిందీలో తీసిన మై భీ లడ్కీ హూ లాంటి హిందీ చిత్రాల్లో నటించారు. భూకైలాస్, మాయాబజార్ లాంటి కన్నడ చిత్రాలలోనూ, విదయాగలే ఎతిలే ఎతిలే, కవిత వంటి మలయాళ చిత్రాలలో కూడా నటించారు. నటసామ్రాట్, విశ్వనట చక్రవర్తి మొదలగు బిరుదులతో తెలుగు ప్రేక్షకులు ఆయన్ను గౌరవించారు. ఎస్వీయార్ నటించిన నర్తనశాల ఇండొనేషియా లోని జకార్తాలో ఆఫ్రో-ఆసియా అంతర్జాతీయ చిత్రోత్సవము?లో ప్రదర్శించ బడడమే కాకుండా కీచకపాత్రకు గాను ఎస్వీయార్ అప్పటి ఎన్నో చిత్రాల కథా నాయకులను వెనుకకు నెట్టి భారతదేశం నుంచి తొలి అంతర్జాతీయ ఉత్తమ నటుడుగా బహుమతి పొందారు. కొన్ని చిత్రాలకు ఆయన దర్శకత్వం వహించారు. ముఖ్యంగా ఆయన దర్శకత్వం వహించిన చదరంగం చిత్రానికి రెండో ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం లభించింది. రెండో చిత్రం బాంధవ్యాలు ఉత్తమ చిత్రంగా నంది పురస్కారం అందుకున్నది. మొదటి సినిమా వైఫల్యం తర్వాత రంగారావు జంషెడ్పూర్ లో టాటా కంపెనీలో ఉద్యోగం లో చేరారు. ఇదే సమయంలో ఆయన మేనమామ బడేటి వెంకట రామయ్య, కోటేశ్వరమ్మ దంపతుల కుమార్తె లీలావతిని 1947 డిసెంబరు 27న వివాహం చేసుకున్నారు. వ్యక్తిగా రంగారావు చమత్కారి, సహృదయుడు. సినిమా సెట్స్ మీద గంభీరంగా ఉండేవారు. వ్యక్తిగత విషయాలు సహనటులతో చర్చించడానికి ఇష్టపడేవారు కాదు. ఆయన ఇష్టదైవం శివుడు. ప్రతిరోజూ శివపూజ చేసిన తర్వాత దినచర్య ప్రారంభించేవారు. యస్వీఆర్ ఒక వేదాంతి. ఆయన ఇంటి లైబ్రరీలో వివేకానందునికి సంబంధించిన పుస్తకాలు ఎన్నో ఉండేవి. తానే స్వయంగా కొన్ని రచనలు కూడా చేశారు. ప్రజాహిత సంస్థలకు లెక్కలేనన్ని విరాళాలు ఇచ్చారు. చైనాతో యుద్ధం వచ్చినపుడు ఏర్పాటు చేసిన సభలో పదివేల రూపాయలు విరాళం ఇచ్చారు. తర్వాత పాకిస్తాన్‌తో యుద్ధం వచ్చినపుడు కూడా ఎన్నో సభలు నిర్వహించి, మిగతా నటులతో కలసి ఎన్నో ప్రదర్శనలు ఇచ్చి, విరాళాలు సేకరించి, ఆ డబ్బును రక్షణ నిధికి ఇచ్చారు. ఆంధ్రప్రదేశ్ లో ఏలూరు, రాజమండ్రి, విజయవాడ, తిరుపతి, పాలకొల్లు, సామర్లకోట, పెనుగొండ, అనకాపల్లి లాంటి ఊర్లలో ఆయనకు సన్మానాలు జరిగాయి. జకార్తాలో పురస్కారం అందుకుని మద్రాసు వచ్చాక మద్రాసు సోషల్ అండ్ కల్చరల్ క్లబ్ , ఆంధ్రా ఫిల్మ్ జర్నలిస్టు సంఘం , దక్షిణ భారత ఫిల్మ్ వాణిజ్య మండలి, మద్రాసు సినిమా ప్రేక్షక సంఘాలు ఘనంగా సన్మానించారు. అన్నై, శారద, నానుం ఒరుపెణ్, కర్పగం, నర్తనశాల సినిమాలకు భారత రాష్ట్రపతి చేతుల మీదుగా పారితోషికం స్వీకరించారు. విశ్వనటచక్రవర్తి, నటసార్వభౌమ, నటసింహ, నటశేఖర తదితర బిరుదులు పొందారు. రంగారావు దర్శకత్వం వహించిన మొదటి చిత్రం చదరంగం ద్వితీయ ఉత్తమ చిత్రంగా నంది అవార్డును, రెండవ చిత్రం బాంధవ్యాలు తొలి ఉత్తమ చిత్రంగా నంది అవార్డును గెలుచుకున్నాయి. నర్తనశాల చిత్రంలో నటనకు ఇండోనేషియా ఫిలిం ఫెస్టివల్లో ఉత్తమ నటుడి అవార్డు, అదే పాత్రకు రాష్ట్రపతి అవార్డు అందుకున్నాడు. 2013 లో భారత సినీ పరిశ్రమ వందేళ్ళ సందర్భంగా విడుదలయిన తపాళాబిళ్ళలలో ఒకటి ఎస్వీ రంగారావు మీద విడుదలయింది. రంగారావుకు తొలినాళ్ళలో మంచి పేరు తెచ్చిన షావుకారు చిత్రంలోని సున్నం రంగడి పాత్ర కోసం తన స్వగ్రామంలో కోడి రంగడు అనే రౌడీని మనసులో పెట్టుకుని అతని మాట తీరుని, ప్రవర్తనా విధానాన్ని అనుకరించారు. సంతానం చిత్రంలో ఆయన పోషించిన గుడ్డివాని పాత్ర కోసం కొన్నాళ్ళు పాటు అంధుల ప్రవర్తనను గమనించారు. మాంత్రికుడి పాత్ర కూడా తాను ఆంగ్ల నాటకాల్లో ధరించిన షైలాక్ పాత్రలను ఆధారంగా చేసుకుని మరింత రౌద్రరసాన్ని కలిపి తనదైన శైలిలో నటించారు. రంగారావు యుముడి పాత్ర పోషించిన సతీ సావిత్రి సినిమా మద్రాసులో జెమినీ స్టూడియోలో చిత్రీకరణ జరుగుతుండగా మద్రాసు పర్యటనకు వచ్చిన చైనా ప్రధాని చౌ ఎన్ లై ఈయన నటనను అభినందించారు. జులై 3, 2018న ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఏలూరులో పన్నెండున్నర అడుగుల ఎత్తైన రంగారావు కంచు విగ్రహాన్ని ఆవిష్కరించారు. 1974 జూలై 18వ తేదీన మద్రాసులో కన్ను మూశారు.